RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను


జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 99 శనివారం 22 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## పంచాయతీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు

- మార్గదర్శకాలు జారీ
- రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు
- ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు
- బీసీలకు ఎస్ఈఈఈపీసీ-2024 సర్వే ప్రాతిపదికన రిజర్వేషన్లు
- మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్న 545 గ్రామీణ మండలాల్లోని 12,760 గ్రామాలు, వాటిల్లో 1,13,534 వార్డుల్లో పంచాయతీ ఎన్నికలు



రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ దృష్ట్యా గత పంచాయతీ ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లన్నీ ఈసారి మారతాయని తెలిపింది. మొదటగా ఎస్టీ, ఆ తర్వాత ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల జాబితాను ఎంపిక చేయాలని నిర్దేశించింది. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం అనుమతించగా ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా గురువారం మార్గదర్శకాలను జారీ చేసింది.రాష్ట్రంలోని

- మిగతా 2 లో




## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

పోలీసు శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథుల నియామకం

చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతలు

## సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్
- కడియంను కాపాడేందుకే దానం నాగేందర్ తో రాజీనామా చేయించే ప్రయత్నం అని ఆరోపణ
- అనర్హత వేటు తప్పించుకునేందుకే ప్రభుత్వం ఎత్తుగడ అని విమర్శలు
- ముందు జీహెచ్ఎంసీ ఎన్నికలు, తర్వాతే ఉపఎన్నికలు అని జోస్యం




సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని కాపాడేందుకే దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే

- మిగతా 2 లో

## బంగ్లాదేశ్‌లో భారీ భూకంపం

- 30 సెకన్లపాటు ఊగిపోయిన కోల్‌కతా
- బంగ్లాదేశ్‌లో 5.2 తీవ్రతతో భూకంపం
- కోల్‌కతా సహా పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రకంపనలు
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేదని అధికారుల వెల్లడి
- అధికారులు పరిస్థితిని నిశితంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు



పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో సంభవించిన భూకంపం పశ్చిమ బెంగాల్‌ను వణికించింది. ఈ ఉదయం కోల్‌కతాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు.భారత కాలమానం ప్రకారం ఉదయం 10:08 గంటలకు ఈ ప్రకంపనలు సంభవించాయి. బంగ్లాదేశ్‌లోని నర్సింగ్ది ప్రాంతానికి 13 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే భూకంపం రావడంతో ప్రకంపనల తీవ్రత ఎక్కువగా ఉంది.ఈ ఆకస్మిక పరిణామంతో కోల్‌కతా, దాని శివారు ప్రాంతాల్లోని ప్రజలు భయంతో వణికిపోయారు. అపార్ట్‌మెంట్లు, ఆఫీసుల్లో ఉన్నవారు వెంటనే భవనాలను ఖాళీ చేసి సమీపంలోని ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. "నేను ఆఫీస్ కాన్ఫరెన్స్ కాల్‌లో ఉండగా అకస్మాత్తుగా సోఫా కదిలింది. కొన్ని క్షణాల్లోనే అది భూకంపమని అర్థమైంది. ఇంత బలమైన ప్రకంపనలు రావడం నా జీవితంలో ఇదే తొలిసారి" అని బారానగర్‌కు చెందిన ప్రియాంక చతుర్వేది తెలిపారు.అలీపూర్‌కు చెందిన 75 ఏళ్ల రవీంద్ర సింగ్ మాట్లాడుతూ, "ప్రకంపనలు 30 సెకన్లకు పైగా కొనసాగాయి. మొదట నాకు

- మిగతా 2 లో

## దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

- దుబాయ్‌లో విన్యాసాలు చేస్తుండగా నేలకూలిన తేజస్ యుద్ధ విమానం
- పైలట్ పరిస్థితిపై ఇంకా వెలువడని అధికారిక ప్రకటన
- తేజస్ విమానానికి ఇది రెండో ప్రమాదం
- కూలిన వెంటనే మంటలు వ్యాపించి దగ్ధమైన విమానం
- ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఈ ప్రమాదం జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది



దుబాయ్ ఎయిర్ షోలో భారత్‌కు చెందిన తేజస్ ఫైటర్ జెట్ కుప్పకూలింది. విమాన ప్రదర్శన సమయంలో ఈ ఫైటర్ జెట్ ఎత్తు తగ్గుతూ కిందకు వస్తున్నట్టు అనిపించింది. అయితే వేగంగా వెళ్లి ఒక్కసారిగా నేలను తాకింది. కొన్ని క్షణాల వ్యవధిలో మంటలు చెలరేగి ఫైటర్ జెట్ పూర్తిగా దగ్ధమైంది. ఘటనాస్థలంలో భారీగా పొగలు అలుముకున్నాయి. తీవ్ర గాయాలతో పైలట్ ప్రాణాలు కోల్పోయారు. పైలట్ మృతిని భారత వైమానిక దళం ధ్రువీకరించింది.భారత వాయుసేనలో వినియోగిస్తున్న తేలికపాటి యుద్ధ విమానం %ఎ.నూ.వా% తేజస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాల సమయంలో ప్రదర్శన చేస్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందారు. ఈ ఘటనపై భారత వైమానక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పైలట్ కుటుంబానికి సానుభూతి ప్రకటించింది. ఈ ప్రమాదానికి గల కారణంపై విచారణకు ఆదేశిస్తున్నట్టు తెలిపింది."దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో పైలట్‌కు తీవ్ర గాయాలై మృతిచెందడం దిగ్భ్రాంతికరం. - మిగతా 2 లో

## మయన్మార్ చెర నుంచి 55 మంది ఏపీ వాసుల విడుదల

- ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- థాయ్‌లాండ్ మీదుగా 370 మంది భారతీయులతో కలిసి స్వదేశానికి
- ఢిల్లీలో బాధితులకు ఆశ్రయం
- ఆర్థిక సాయం అందించిన ఏపీ ప్రభుత్వం
- బాధితులంతా విజయవాడ, విశాఖపట్నం వాసులుగా గుర్తింపు



మయన్మార్‌లో సైబర్ నేరగాళ్ల ముఠాల చెరలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో 55 మంది సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. అధిక జీతాలు వచ్చే ఉద్యోగాల పేరుతో మోసపోయిన వీరిని, భారత ప్రభుత్వం రక్షించి థాయ్‌లాండ్ మీదుగా ప్రత్యేక

- మిగతా 2 లో

## ఏపీలో పదో తరగతి విద్యార్థులకు అలర్ట్

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పరీక్షలు

ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు పరీక్ష నిర్వహణ







## సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

ఏపీ ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి

ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని విమర్శ

తెలంగాణ డిమాండ్లు, ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన

ఒక్క టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక

## జనవరి నుంచి 'సంజీవని'

- ఆపై రాష్ట్రవ్యాప్తంగా!
- ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో సమీక్ష
- జనవరి నుంచి చిత్తూరు జిల్లావ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు
- ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల వైద్యకళాశాల నిర్మాణంపై సీఎం చర్చ
- తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చ
- విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన
- బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం



ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి కావాలన్నారు. సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు పూర్తయ్యాయని, వచ్చే నెలాఖరు నాటికి మొత్తం పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. నిర్మాణాలు వీలైనంత త్వరగా పూర్తి చేసి మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ వైద్య కళాశాలల - మిగతా 2 లో

# సంపాదకీయం

## ప్రజల్ని విడిచి పెట్టుబడికి వత్తాసు

నేడు మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తి 4.19 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని, దేశం ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద మార్కెట్ ఎకనామీగా అవతరించింది. కానీ దేశ పీడిత ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుంచి నేటి వరకు కూడా భారత దేశ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయమే. దేశ భూభాగంలో 60శాతం భూమి ఉన్నది (దాదాపు 140 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ యోగ్యమైన భూమి). అందులో 44శాతం భూమి నేటికీ 2 లక్షల భూస్వాముల, 3 లక్షల నయా భూస్వాముల (బడా పెట్టుబడిదారులు, బహుళ జాతి సంస్థల) చేతుల్లో ఉన్నది. మిగతా 56శాతం భూమి దేశంలోని 93.03 మిలియన్ల పెద్ద, మధ్య తరగతి, చిన్న, సన్నకారు రైతుల చేతుల్లో ఉంది.భారతదేశంలోని 6,40,932 గ్రామాల్లో, 7,933 పట్టణాల్లో, 4,000 నగరాల్లో 140.63 కోట్ల జనాభా జీవిస్తున్నది. ఇందులో 72.2శాతం జనాభా గ్రామాల్లో జీవిస్తుండగా, 27.8శాతం జనాభా పట్టణాల్లోను, నగరాల్లోను జీవిస్తున్నది. దేశ రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూల్‌లోని 14 రాష్ట్రాల్లో 705 గిరిజన తెగలు సుమారు 10 కోట్ల 40 లక్షలు జీవిస్తున్నాయి. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల సేకరణ. వీరు దేశ జనాభాలో 8.6శాతం ఉన్నారు. దేశ వ్యాప్తంగా దళిత జనాభా 20 కోట్ల 14 లక్షలు కాగా, దేశ జనాభాలో వీరిది దాదాపు 16.6శాతం. దేశంలో ముస్లిం ప్రజలు దాదాపు 20 కోట్లుండగా, ఇది దేశ జనాభాలో 14శాతం. నేటికీ దేశంలో దాదాపు 49.25 కోట్ల అసంఘటిత - సంఘటిత కార్మికులుండగా ఇందులో సంఘటిత కార్మికులు కేవలం 2 కోట్ల 60 లక్షలు మాత్రమే. మిగతా 46 కోట్ల 40 లక్షల కార్మికులు అసంఘటిత కార్మిక రంగానికి చెందినవారే. ఇందులో భూమిలేని వ్యవసాయ కూలీలు 14 కోట్ల 40 లక్షలున్నారు. ఈ వ్యవసాయ కూలీలు గ్రామాల్లోనే జీవిస్తున్నారు.సరిగ్గా 34 ఏళ్ళ క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రపంచీకరణ%-%సరళీకరణ%-%ప్రయివేటీకరణలను ఆ తర్వాత వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ దేశ కార్మిక రంగం తమ రక్త మాంసాలను ధారపోసి పోగుచేసిన 331 ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన దాదాపు 20 లక్షల కోట్ల ఆస్తులను కేవలం రూ.3,47,439 కోట్లకే దేశీయ బడా పెట్టుబడిదారులకు, బహుళ జాతి సంస్థలకు అమ్మివేసింది. ఫలితంగా గత మూడున్నర దశాబ్దాలుగా దేశ సంఘటిత కార్మిక రంగానికి చెందిన కోట్లాది కార్మికులు రోడ్డునపడ్డారు. దేశ పీడిత ప్రజలకు చెందిన ఈ ప్రభుత్వ ఆస్తులు బడా పెట్టుబడిదారుల, బహుళ జాతి సంస్థల వశమయ్యాయి. ఫలితంగా దేశీయ బడా పెట్టుబడిదారులు ముకేశ్ అంబానీ, అదానీ, టాటా గ్రూప్, రుస్తుంజీ తదితరుల ఆస్తులు దాదాపు రూ.20 లక్షల కోట్లకు చేరుకోగా, దేశంలోని 298 బడా పెట్టుబడిదారుల ఆస్తులు రూ.98 లక్షల కోట్లకు చేరుకున్నాయి.ఈ 75 ఏళ్ళుగా స్వాతంత్ర ఉద్యమ ఫలితాలు ఈ దేశ 80శాతం ప్రజలకు అందలేదు. రోజురోజుకు ప్రభుత్వాల పని విధానం పేదలు, మరింత పేదలుగాను, ధనవంతులు మరింత కుబేరులుగాను మారేందుకు ఉపయోగపడుతున్నది. దేశ ప్రజల సకల సంపదను ప్రభుత్వాలు దేశీయ బడా పెట్టుబడిదారులకు, బహుళజాతి సంస్థలకు అప్పచెప్పాయి. ఇప్పుడు ఈ పెట్టుబడిదారులు, బహుళజాతి సంస్థలు దేశంలోని అడవి మీద, అడవిలోని ఖనిజ సంపద మీద కన్ను వేశాయి. దాన్ని దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. వీరికి ఆ వీలు కల్పిస్తూ ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలపై అణచివేతను కొనసాగిస్తున్నాయి.భారతదేశంలోని ఉత్పత్తి సాధనాలు ఉత్పత్తి శక్తులకు దక్కి, నిజమైన ప్రజాస్వామికస్ఫూర్తితో "సమ సమాజం" ఏర్పడాలన్న లక్ష్యంతో మార్క్సిజాన్ని ఆధారం చేసుకుని ఏప్రిల్ 22, 1981న ఉద్భవించిన పీపుల్స్‌వార్ పార్టీ, కాలక్రమేణా సీపీఐ (మావోయిస్టు) పార్టీగా మారి, దేశ ప్రజలకు తానున్నానని కొంత భరోసా ఇచ్చింది. కానీ 2004 నుండి ఆ పార్టీ నిత్య నిర్బంధాన్ని అనుభవిస్తూ దేశంలోని అయిదవ షెడ్యూల్‌కు మాత్రమే పరిమితమైంది. కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మొదట గ్రీన్ హంట్, ఆపరేషన్ ప్రహర్, ఆపరేషన్ సమాధాన్‌లతో మావోయిస్టు పార్టీని నిర్మూలించే ప్రయత్నం చేశాయి. ఆ ప్రయత్నాలు ఫలించకపోవడం వలన, రెండు సంవత్సరాల నుండి 'ఆపరేషన్ కగార్' పేరుతో చుట్టివేత కార్యక్రమం మొదలైంది. అయిదవ షెడ్యూలులోని ఆదివాసీ ప్రాంతాలకు, అడవికి పరిమితమైన ఆ పార్టీ నాయకత్వాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ వ్యూహం వలన అమాయక ఆదివాసులు, వారికి నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీ గత 45 సంవత్సరాలుగా మునుపెన్నడూ నష్టపోనివిధంగా నష్టపోతున్నది. ఈ అమానుష దారుణ మారణకాండ వలన దేశ పీడిత ప్రజల "సమ సమాజ ఏర్పాటు" కల చెదిరిపోతున్నది.

## మయన్మార్ చెర నుంచి 55 మంది ఏపీ వాసుల విడుదల

**మొదటిపేజీ తరువాయి** - విమానాల్లో ఢిల్లీకి తరలించింది. మొత్తం 370 మంది భారతీయులను స్వదేశానికి తీసుకురాగా, వారిలో 55 మంది ఏపీకి చెందిన వారు ఉన్నారు.బాధితులంతా విజయవాడ, విశాఖపట్నం నగరాలకు చెందిన వారని ఏపీ ప్రభుత్వ అధికారులు గుర్తించారు. ఢిల్లీ విమానాశ్రయంలో భారత ప్రభుత్వ అధికారులు వారిని ఏపీ భవన్ సిబ్బందికి అప్పగించారు. వెంటనే వారిని ఏపీ భవన్‌కు తరలించి, తాత్కాలిక వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. మయన్మార్‌లో నేరగాళ్లు వారి మొబైల్ ఫోన్లు, డబ్బు లాక్కోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించింది.అనంతరం రైల్వే అధికారులతో సమన్వయం చేసి, ఎమర్జెన్సీ కోటాలో టిక్కెట్లు ఖరారు చేశారు. వీరంతా ఈరోజు తమ స్వస్థలాలకు రైళ్లలో బయలుదేరనున్నారు. కష్టకాలంలో తమను ఆదుకుని, అన్ని ఏర్పాట్లు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికే 24 మందిని ప్రభుత్వం రక్షించగా, తాజా ఆపరేషన్‌తో మయన్మార్‌లోని సైబర్ ముఠాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రక్షించిన వారి సంఖ్య 79కి చేరింది.

## ఏపీలో పదో తరగతి విద్యార్థులకు అలర్ట్

**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ bse.ap.gov.in ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

**పరీక్షల తేదీల పూర్తి వివరాలు**

మార్చి 16: ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్-1)
మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్
మార్చి 20: ఇంగ్లీష్
మార్చి 23: గణితం
మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం)
మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం)
మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం)
మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2)
ఏప్రిల్ 1: OSSSC సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2).

## బంగ్లాదేశ్‌లో భారీ భూకంపం

**మొదటిపేజీ తరువాయి** - కళ్లు తిరుగుతున్నాయేమోనని కుటుంబసభ్యులు అన్నారు, కానీ అది భూకంపమేనని తర్వాత స్పష్టమైంది" అని చెప్పారు.అయితే, ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదని పశ్చిమ బెంగాల్ విపత్తు నిర్వహణ శాఖ ప్రాథమికంగా వెల్లడించింది. అధికారులు పరిస్థితిని నిశితంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

## దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

**మొదటిపేజీ తరువాయి** - మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో పైలట్ కుటుంబానికి అండగా ఉంటాం. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతాం."

**ఆకాశాన్ని అలుముకున్న నల్లటి పొగ :** ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్‌లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రపంచంలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన అయిన దుబాయ్ ఎయిర్‌షోలో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ఈ ఎయిర్‌షోలో పాల్గొని సందడి చేస్తాయి.

**భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఆర్డర్లు :** తేజస్ యుద్ధ విమానం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్-HALలో తయారైంది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 4.5వ తరం ఫైటర్‌జెట్. భారత్ తయారు చేసిన తొలితరం యుద్ధ విమానం తేజస్ ఎంకే 1A. భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఇప్పటికే వైమానిక దళం ఆర్డర్లు ఇచ్చింది. 350కి పైగా తేజస్ విమానాలను ఇండక్ట్ చేసుకునేందుకు సిద్ధమైంది. గత అక్టోబర్‌లో 2 విమానాలను వైమానికదళానికి HAL అందించింది.

**తేజస్ ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి :** కాగా, ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి. అంతకుముందు ఈ ఏడాది మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో తేజస్ ఫైటర్ జెట్ శిక్షణ సార్టీలో ఉండగా కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.

# జనవరి నుంచి 'సంజీవని'

**మొదటిపేజీ తరువాయి** - ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. వీటి ద్వారా ప్రజలకు, విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు.70 శాతం పడకలు పేదలకు: ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించామని, వీటిల్లో సగం మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలన్నారు. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్‌నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నామని, వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉండనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు.రోగులకు మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలని తేల్చిచెప్పారు. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలని, బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలన్నారు. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. కుప్పంలో పైలట్‌గా అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.డిజిటల్ హెల్త్



రికార్డులు సిద్ధం: డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని చెప్పారు. కుప్పంలో సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్‌ను సిద్ధం చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి డిజిటల్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని, 49 వేల మంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు వెల్లడించారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, దయాబెటీస్ లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1వ తేదీ నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు.టాటా-బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి: రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సంజీవని ప్రాజెక్టు సమర్థంగా అమలు చేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. టాటా-బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచురోపతి ఆస్పత్రితో పాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

**యూనివర్సల్ హెల్త్ పాలసీ:** రాష్ట్రంలో 2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్‌లు ఆస్పత్రుల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా ఒక నెలకు రూ. 330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఏ వ్యాధికి ఎంత ఖర్చు చేస్తున్నామో విశ్లేషించాలని చంద్రబాబు సూచించారు. ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతో పాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

# సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

**మొదటిపేజీ తరువాయి** - కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రిబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు.ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు.1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు."ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.

## దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

**మొదటిపేజీ తరువాయి** - మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో పైలట్ కుటుంబానికి అండగా ఉంటాం. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతాం."

**భారత వాయుసేన**

**ఆకాశాన్ని అలుముకున్న నల్లటి పొగ**

ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్‌లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రపంచంలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన అయిన దుబాయ్ ఎయిర్‌షోలో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ఈ ఎయిర్‌షోలో పాల్గొని సందడి చేస్తాయి.

**భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఆర్డర్లు**

తేజస్ యుద్ధ విమానం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్-HALలో తయారైంది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 4.5వ తరం ఫైటర్‌జెట్. భారత్ తయారు చేసిన తొలితరం యుద్ధ విమానం తేజస్ ఎంకే 1A. భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఇప్పటికే వైమానిక దళం ఆర్డర్లు ఇచ్చింది. 350కి పైగా తేజస్ విమానాలను ఇండక్ట్ చేసుకునేందుకు సిద్ధమైంది. గత అక్టోబర్‌లో 2 విమానాలను వైమానికదళానికి HAL అందించింది.


**తేజస్ ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి**

కాగా, ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి. అంతకుముందు ఈ ఏడాది



మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో తేజస్ ఫైటర్ జెట్ శిక్షణ సార్టీలో ఉండగా కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ




**మొదటిపేజీ తరువాయి** - తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ (పర్సనల్) వంటి అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది.మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి, ఏడీజీ (పర్సనల్) గా చౌహాన్, నాగర్ కర్నూలు ఎస్పీగా సంగ్రామ్ పాటిల్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్ర, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్, వనపర్తి ఎస్పీగా సునీత, నార్కోటిక్ ఎస్పీగా పద్మలను బదిలీ చేసింది. మల్కాజ్‌గిరి డీసీపీగా శ్రీధర్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ఖార్గే, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, సీఐడీ డీజీగా పరిమళ నూతన్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎం. చేతనలు నియమితులయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు



**మొదటిపేజీ తరువాయి** - ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒకవేళ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రభుత్వం పరువు పోతుందని, ఆ ముప్పు నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ఈ రాజీనామా డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ముందుగా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉపఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.రాష్ట్రంలో ముందుగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తాయని, ఆ తర్వాతే ఉపఎన్నికలు జరుగుతాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆయన విమర్శించారు.

## పంచాయతీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు

**మొదటిపేజీ తరువాయి** - 31 జిల్లాల్లో ఉన్న 545 గ్రామీణ మండలాల్లోని 12,760 గ్రామాలు, వాటిల్లో 1,13,534 వార్డుల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి.ఎన్నికల్లో 50 శాతం మేరకు రిజర్వేషన్లు, మిగిలిన 50 శాతం జనరల్ కేటగిరీ స్థానాలుంటాయి. 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే (ఎస్ఈఈఈపీసీ) 2024 ప్రకారం బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలి.ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కేటాయించాలి. బీసీ రిజర్వేషన్లు ఎస్ఈఈఈపీసీ-2024 సర్వే ప్రాతిపదికన ఉంటాయి.సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయాలి.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటాయి. ఏప్రాంతంలోనైనా జనాభా సమానంగా ఉంటే లాటరీ విధానంలో ఆ స్థానానిక రిజర్వేషన్ ఖరారు చేయాలి.

**మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.**

సరి సంఖ్యలో సీట్లకు సమస్య లేదు. బేసి సంఖ్యలో సీట్లు ఉంటే 0.5 శాతాన్ని పరిగణలోనికి తీసుకోవద్దు. సున్నాను పరిగణించి




నిర్ణయం తీసుకోవాలి. ఉదాహరణకు ఏదేని మండలంలో 11 సీట్లు ఉంటే 5.5 రిజర్వేషన్ రావాలి. 0.5ను పరిగణనలోకి తీసుకోకుండా 5 సీట్లనే కేటాయించాలి.పంచాయతీ ఎన్నికల కోసం రిజర్వేషన్లు, జనరల్ కేటగిరీలో సీటు కేటాయిస్తే దానిని మార్చే అవకాశం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నీ సరిచూసుకునే ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల్లో పేర్కొంది.

**మూడు విడతల్లో ఎన్నికలు :** రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఈ నెల 24న హైకోర్టులో విచారణ పూర్తికాగానే అదేరోజు లేదా మరుసటిరోజు షెడ్యూల్ ప్రకటించాలని ఎస్ఈసీ భావిస్తోంది. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక సిద్ధం చేసింది. డిసెంబరు 17 వరకు వార్డు సభ్యులు, సర్పంచ్‌ల ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో 12,760 పంచాయతీలు, 1,13,288 వార్డులు ఉన్నాయి. మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి అదేరోజున ఫలితాలు ప్రకటించేలా ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తోంది.రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదినీ గురువారం ఉన్నతాధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్ జాబితాలో తప్పులను సరిదిద్దే ప్రక్రియ గురువారం ప్రారంభించారు. ఈనెల 23న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు. బ్యాలెట్ బాక్సులు, ఇంకా తదితర ఎన్నికల సామగ్రిని ఇదివరకే ఎన్నికల సంఘం సేకరించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టులో వివాదం తేలిన తర్వాతే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 22 - 11 - 2025

# జయ్యరం గ్రామంలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



**మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్:** శుక్రవారం రోజున ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని జయ్యారం గ్రామం, చిన్న గూడూరు మండలం, మహబూబాబాద్ జిల్లా మత్స్యకారుల చేత అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్ గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రభుత్వం మత్స్యకారులకు చేస్తున్న కృషి, చేసిన సేవల్ని మనం వినియోగించుకొని మున్ముందు మత్స్య సంపదను పెంపొందించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సందేన బోయిన వెంకన్న, కార్యదర్శి అప్పనబోయిన కృష్ణ, సందెనబోయిన వీరభద్రం, సందెనబోయిన మల్లేష్, అప్పనబోయినవెంకటనారాయణ, గొల్ల ఉప్పలయ్య, గొల్ల వెంకన్న, అప్పనబోయిన వీరన్న, అప్పనబోయినరాఘవులు, గోల ఐలయ్య, సందెన బోయిన ఉపేందర్ ,బొజ్జ ఉపులయ్య, అప్పనబోయిన శ్రీను, అప్పన బోయిన మల్లయ్య మత్స్యశాఖ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మోటార్‌సైకిల్ ఢీకొని వ్యక్తి గాయాలు



**ముధోల్, నవంబర్ 21'తెలంగాణ సేన న్యూస్. :** ముధోల్,: మండలంలోని సరస్వతి నగర్ గ్రామానికి చెందిన గాడేకర్ సాయినాథ్ (35) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందారు. గురువారం సాయంత్రం న్యూ ముద్గల్ నుండి సరస్వతి నగర్ రహదారిపై నడుచుకుంటూ వెళ్లగా, భైంసా వైపుకు అతివేగంగా వెళ్తున్న బైక్ వెనుకనుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయినాథ్ తలకు, ఎడమ మోచేతికి గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే భైంసాలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు పంపించారు. మోటార్‌సైకిల్ నడిపిన వ్యక్తి అబ్దుల్ ముకిమ్ మదీనా కాలనీ, భైంసా అని గుర్తించారు. ఈ ఘటనపై గాయపడిన వ్యక్తి భార్య గాడేకర్ వర్ష ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముధోల్ సబ్ ఇన్స్పెక్టర్ బి.పెర్సిస్ తెలిపారు.


# యదేచ్ఛగా అక్రమ షెడ్ నిర్మాణాలు...

బండ్లగూడ మెయిన్ రోడ్డులో అక్రమ షెడ్ నిర్మాణం..

చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు..

నాగారం మున్సిపల్ కీసరకు వెళ్లే అహ్మద్ గూడ మెయిన్ రోడ్డు లో అక్రమ షెడ్ నిర్మాణం..

అక్రమ నిర్మాణాలపై స్పందించని కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారిణి...?






**నాగారం,నవంబర్ 21,(తెలంగాణ సేన) :** నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లి సిగ్నల్ నుంచి కీసరకు వెళ్లే అహ్మద్ గూడ మెయిన్ రోడ్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు కాకుండా అక్రమ షెడ్ నిర్మాణం. అక్రమార్కులు కనుసన్నల్లో ధర్జాగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంచేస్తున్నారనేది అంతుచిక్కడం ప్రశ్న? మున్సిపల్ నుంచి ప్రభుత్వానికి వచ్చే ఆదాయం సమకూర్చే విభాగంలోని టౌన్ ప్లానింగ్ ప్రథమ పాత్ర పోషిస్తుంటే... అక్రమ నిర్మాణాలతో ఖజానాకు గండిపడుతుంటే నాగారం కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నలు? ఇలాంటి అవినీతి అక్రమాలకు పరిష్కారం లేదా..? అంటే నాగారం మున్సిపల్ లో అక్రమాలకు అడ్డాగా మారింది అనడంలో సందేహం లేదు..? ఇక వివరాల్లోకి వెళ్తే రాంపల్లి సిగ్నల్ నుంచి కీసరకు వెళ్లే అహ్మద్ గూడ మెయిన్ రోడ్ లో అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో అక్రమనిర్మాణాల పై ఎన్నోసార్లు కథనాల రూపంలో వార్తాలు ప్రచురించిన సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవరించడం ఎంతవరకు సమంజసం? ఈ అక్రమ నిర్మాణం పై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నాయి.

# అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు GHMC షాక్...






**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రముఖ సినిమా నిర్మాణ కేంద్రాలైన అన్నపూర్ణ స్టూడియోస్ మరియు రామానాయుడు స్టూడియోస్పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల దృష్టి పడింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వ్యవహారంలో భారీగా పన్నుల ఎగవేత జరిగినట్లు GHMC సర్కిల్-18 అధికారులు గుర్తించారు.GHMC నియమాల ప్రకారం ట్రేడ్ లైసెన్స్ ఫీజు వ్యాపార సంస్థ యొక్క అసలు విస్తీర్ణం ఆధారంగా వసూలు చేయాలి. అయితే స్టూడియోలు తమ విస్తీర్ణాన్ని తక్కువగా చూపి తక్కువ ఫీజులు చెల్లిస్తూ వచ్చినట్లు అధికారులు గుర్తించారు

**అన్నపూర్ణ స్టూడియోస్..**చెల్లించాల్సిన ఫీజు: రూ.11.52 లక్షలు చెల్లిస్తున్న ఫీజు: కేవలం రూ.49,000 భారీగా తక్కువగా చూపిన విస్తీర్ణంతో పన్నుల ఎగవేత చేసినట్లు GHMC నివేదికల ద్వారా స్పష్టమైంది.రామానాయుడు స్టూడియోస్.. చెల్లించాల్సిన ఫీజు: రూ.1.92 లక్షలు ప్రస్తుతం చెల్లిస్తున్నవి: కేవలం రూ.1,900 ఇక్కడ కూడా విస్తీర్ణం తక్కువగా చూపినట్లు అధికారులు గుర్తించారు.

**GHMC చర్యలు..**

ఇద్దరు స్టూడియోలకు నోటీసులు జారీ చేశారు.అసలు విస్తీర్ణానికి అనుగుణంగా పూర్తి స్థాయి ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని ఆదేశించారు.రికార్డులను పరిశీలించి అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకునే సూచనలు ఇచ్చారు.

# సంస్కృత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్...







**వేములవాడ, నవంబర్ 21 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిబడిన సంస్కృత పాఠశాలను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు, భోజనం మరియు ఫలహారాల నాణ్యత, ఉపయోగిస్తున్న సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన భోజనం మరియు అవసరమైన సౌకర్యాలుకల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

**అల్పాహారం పై ఆది ఆగ్రహం**

విద్యార్థులకు తయారు చేసిన కిచిడీని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

# పార్టీ పర రిజర్వేషన్లన్ వ్యతిరేకిస్తూ నల్ల రిబ్బన్లతో బీసీ నాయకుల నిరసన





**వేములవాడ, నవంబర్ 21 (తెలంగాణ సేన) :** పంచాయతీ ఎన్నికలు పార్టీ పర రిజర్వేషన్లతో జరుపుటకు ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ బీసీ నేతలు నల్ల రిబ్బన్లను ధరించి అంబేద్కర్, జ్యోతిభా పులేలకు వినతి పత్రాలు సమర్పించారు. బీఫారాలు,పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలను 42 శాతం బీసీలకు పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కేబినెట్లో నిర్ణయం తీసుకొని,ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేయడాన్ని నిరసిస్తూ,ఈ రోజు వేములవాడ బీసీ సంఘం కార్యాలయం ముందున వివిధ బీసీ సంఘాల నేతలు నల్ల రిబ్బల్లను ధరించి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిభా పులే గార్ల చిత్ర పటాలకు వినతి పత్రాలను సమర్పించి,పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పర రిజర్వేషన్లను ఉపసంహరించుకోవాలని,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా,శాస్త్రీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తూ బీసీ నేతలు నినాదాలు ఇచ్చారు.

పొలాస నరేందర్ మాట్లాడుతూ,కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని బీసీ డిక్లరేషన్ చేసి,అధికారంలోకి వచ్చాక కేంద్రం మేడలు వంచైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా,రాజ్యాంగ బద్ధంగా కల్పించి తీరుతామని పదే పదే పలు సందర్భాల్లో నొక్కి వక్కాణించడం జరిగిందని,ఇప్పుడేమో కేంద్రానికి పంపిన బీసీ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని,కోర్టులు అంగీకరించడం లేదని సిఎం గారు తేతులెత్తేసి,పార్టీ గుర్తులు, బీఫారాలు లేని పంచాయతీ ఎన్నికలను 42 శాతం పార్టీ పరంగా రిజర్వేషనల్లు కల్పిఇస్తామని మొన్నటి కేబినెట్లో నిర్ణయం తీసుకొని ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేస్తుండడం విడ్డూరంగా ఉందని నరేందర్ అన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్ధంగా బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరాలని, పార్టీ పర రిజర్వేషన్ల ఆలోచనను,నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని, బీసీలను నయవంచన చేయాలని చేస్తే,బీసీలు ఊరుకునేది లేదని,రిజర్వేషన్లను పోరాడి చట్టబద్ధంగా సాధిస్తామని,మెమెంతో నాకంత వాటా - కోటా సాధించి తీరుతామని,తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీ ఉద్యమాన్ని జయశంకర్ సార్, బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమీషన్ స్ఫూర్తితో ఉద్యమించి,ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసి పడేలా చేస్తామని నరేందర్ అన్నారు. అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకవెళ్తామన్న సిఎం గారు ఢిల్లీకి తీసుకెళ్ళి ప్రధానిని,రాష్ట్రపతిని కల్పించి కేంద్రంపై ఒత్తిడి పెంచి,అవసరమైతే ఢిల్లీని దిగ్బంధాలని,తమిళనాడు నాటి ముఖ్యమంత్రి జయలలిత తరహాలో చట్టబద్ధంగా రిజర్వేషన్లను సాధించాలని,వెనుకడుగు వేయవద్దని,మడమ తింపవద్దని,బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని, కోర్టులతో న్యాయపోరాటం,కేంద్రంతో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాలని సిఎం గారికి నరేందర్ విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది,తెలంగాణ ఉద్యమ నేత,బీసీ నేత నేరేళ్ళ తిర్మల్ గౌడ్,పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపుకారి సత్తయ్య,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,జిల్లా బీసీ నేతలు కదారి రాములు,చింతలకోటి రామస్వామి గౌడ్,మారం కుమార్,లింగంపల్లి దేవయ్య,ఉయ్యాల భూమయ్య,బుర్ర దశ గౌడ్, దురి శెట్టి చంద్రకాంత్, రాపెల్లి రమణ,నూగురి ప్రకాశం, ముద్రకోల గణేష్, కాత్రోజు ప్రభాకర్,గోగికారి శ్రీను, సంకుర్తి బూమయ్య, మొతుకు బాలయ్య,ఓ దేవయ్య,నాయిబ్రాహ్మన రాజు,బుర్ర లక్ష్మి రాజం గౌడ్, పెంట రాజు ,అన్నారపు నర్సయ్య,కోరేపు రాజు, మహబూబలీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం..

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ అర్బన్ రూరల్ మండలంలో

ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన విప్





**వేములవాడ, నవంబర్ 21 (తెలంగాణ సేన) :** వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి,వేములవాడ అర్బన్ మండలం రుద్రావరం గ్రామంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి,అర్బన్ మండలంలో రుద్రావరం గ్రామాల్లో మహిళా ఉన్నతి. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఆనాడు పేద ప్రజలకు గరీబి హటావో్,బ్యాంకుల జాతీయకరణ లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేశారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

**ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి**

ముంపు గ్రామాల ప్రజలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వంలో ముంపు గ్రామాల పరిధిలో 4696 ఇందిరమ్మ ఇళ్ల కింద 5 లక్షల మంజూరు పత్రాలు ప్రజలకు పంపిణీ చేశామని చెప్పారు.ముంపు గ్రామాల ప్రజల బాధలు తెలిసిన వాడిగా ముంపు గ్రామాల సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు.రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు.అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమం ఎక్కడ కూడా ఆపలేదని పేరుకొన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5.లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సాధికారతకు ఉపయోగపడుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేసే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18-59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు,60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా,ప్రమాద బీమా అమలు చేస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,ప్యాక్స్ ఛైర్మెన్ రేగలపాటి కృష్ణదేవరావు,డీఆర్డీఓ శేషాద్రి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్,పిల్లి కనకయ్య,మాజీ సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి...

వార్షిక తనిఖీల్లో భాగంగా తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.





**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 21 (తెలంగాణ సేన) :** తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలను , వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి, స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది, అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేస్తూ శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి రోజు విస్తృతంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

# సిఐటీయూ మండల కమిటీ కన్వీనర్‌గా యాకన్న






**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** చిన్న గూడూరు మండల కేంద్రంలోని సిఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం మండల అధ్యక్షులు జినుక వీరప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కమిటీ ఎన్నిక జరిపి కన్వీనర్‌గా బోయిని యాకన్న, కో%-%కన్వీనర్‌గా అంగన్వాడి టీచర్ వెంకట్ రత్నం,సభ్యులు గా రహీం పాషా,మన్నే జ్యోతి, మూల జ్యోతి,కోల వెంకన్న, గ్రామపంచాయతీ గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదుపరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గునిగంటి మోహన్, సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటా ఉపేందర్, సిఐటీయూ మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న, బిల్డింగ్ రంగం జిల్లా నాయకుడు కొండ ఉప్పలయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం,బోర్డు లబ్ధుల పంపిణీ,భద్రతా చర్యలు, ప్రమాద బీమా వంటి అంశాలపై సంఘం మరింత శ్రమించాలని సూచించారు. కొత్త కమిటీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన కన్వీనర్ బోయిని యాకన్న మాట్లాడుతూ.. కార్మికుల కోసం తనవంతు కృషి చేస్తానని, సభ్యత్వ విస్తరణపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నామ రాజు, వెంకన్న,కోల రవి,శ్రీను, రాంబాబు,దశరద,యాకుబ్, రాములు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి...

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**చందుర్తి, నవంబర్ 21 (తెలంగాణ సేన) :** చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలోసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో కలర్ ఫుల్ గా ఎల్లో డే




**ముధోల్:21నవంబర్(తెలంగాణ సేన న్యూ స్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో కలర్ ఫుల్ గా ఎల్లో డేను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి పసుపు రంగు బట్టలను ధరించి ఉల్లాసంగా ఉత్సాహంగా ఆట,పాటలు పాడుతూ సంతోషంగా ఎల్లో డే ను నిర్వహించారు. తరగతి గదిలో బోర్డుపై ఎల్లో కలర్ లో వాచ్, పండ్లు, జంతువులు, నక్షత్రాలు, మోటరు వెహికల్ ఫోటోలను ప్రదర్శించారు. కాగితంతో ఎల్లో కలర్ లో ఆట వస్తువులను తయారు చేసి ఆడుకున్నారు. దీంతో విద్యార్థుల్లో ఆలోచనలు భావాలు, చక్కని నైపుణ్య అభివృద్ధికి సహాయ పడతాయని పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**తెలంగాణ సేన :నవంబర్ 21:** (ముధోల్) : నిర్మల్ జిల్లా: ముధోల్ మండల కేంద్రంలో విట్టోలి గోదాం సమీపంలో పోలీసుల విస్తృత తనిఖీలు చేశారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి వాహన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉంచాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా. మైనర్లకు వాహనాలు ఇచ్చినా చర్యలు తప్పవని సూచించారు వారి యొక్క తల్లిదండ్రులను కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు ముధోల్ ఏఎస్ఐ యశ్వంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాసర ఆలయంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టండి

## ఆలయ ఏఈఓ కు ప్రత్యేక వినతి పత్రం

## తెలంగాణ హిందూ రాష్ట్ర సమన్వయ సమితి



**తెలంగాణ సేన నవంబర్ 21 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా :- బాసర భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలంటూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హిందూ సమితి కమిటీ సభ్యులు ఆలయ ఏ ఈ ఓ సుదర్శన్ గౌడ్ కు ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆలయంలో 150 రూపాయలు అక్షరాభ్యాస కార్యక్రమానికి ఉచిత లడ్డు నిలిపివేయడంపై అలాగే అభిషేకం లడ్డు 100 రూపాయల నుండి 150 రూపాయలకు పెంచడంపై హిందూ సంఘాలు ఆలయ అభివృద్ధి కుంటుపడుతుందని, ఈ సందర్భంగా భక్తులకు కలుగుతున్న ప్రధాన సమస్యలపై అలాగే ఆలయంలో జరుగుతున్న పలు అవకతవకలపై ఆలయ అధికారులతో చర్చించారు. ఆలయాన్ని ఒక వ్యాపార కేంద్రంగా ఎండోమెంట్ అధికారులు చూడడంపై హిందూ సంఘాలు మండిపడ్డాయి. ముఖ్యంగా ఆలయంలో నిత్యం వేలాది సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో కనీసం భక్తుల సౌకర్యార్థం కానా రాణి మరుగుదొడ్ల సౌకర్యాలు, ఇలా అనేక ఇబ్బందులు భక్తులపై ఉన్నందున వాటిని మెరుపుపరచడానికి మా వంతుగా భక్తులకు న్యాయం జరిగే విధంగా చూడటానికి మీ అందరి సహాయ సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే విధంగా అందరి సహకారం ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రీయ శివాజీ సేన సమితి అధ్యక్షులు పన్నెంవార్ శ్రీహరి, కార్యదర్శి చేతన్, కార్యకర్త శేఖర్, అనిల్ కదం, తేజస్వి మీడియా బాలాజీ గౌడ్ తదితరులు పాల్గొన్నార

# కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ముధోల్ ఎమ్మెల్యే



**నిర్మల్, నవంబర్ 21(తెలంగాణ సేన న్యూస్) :** జలసంచాయ్- జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా ఖ్యాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

# జిల్లా స్థాయి అవార్డు గ్రహీత కు ఘన సన్మానం



**తెలంగాణ సేన నవంబర్ 21 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా:- బాసర మండల కేంద్రంలో కౌట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తాటి గంగాదాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు ను అందుకోవడంతో, వీరితోపాటు జిల్లా ఉన్నత బాలికల పాఠశాల కాంప్లెక్స్ నూతన సెక్రటరీగా నియమించబడిన మమ్మాయి శ్రీనివాస్ పీజీహెచ్ఎం ను కూడా శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం బాసర మండల పరిధిలోని ఉపాధ్యాయ ప్రత్యేక సమావేశం ఉండగా ఉత్తమ అరుదు గ్రహీతలకు సన్మానం చేసి కొందరు మాట్లాడుతూ... జిల్లా నుండి మన మండలంలో ఇద్దరికీ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవడం గర్వకారణమని ఇలాంటి రాష్ట్రస్థాయి ఆడులు పొంది బాసర మండలానికి తలమానికంగా నిలిచే విధంగా ప్రతి ఒక్కరు తమ కృషిని చాటుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్క రామయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన. :** ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య నీ వారి నివాసంలో కలిసి బిలేటెడ్ హ్యాపీ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సీతక్క చుక్క రామయ్య కి పుష్పగుచ్ఛము అంద చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

# బత్తుల పల్లి క్లస్టర్ లో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ఏర్పటు చేయాలి

## తుడుం దెబ్బ డిమాండ్



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బత్తుల పల్లి క్లస్టర్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" డిమాండ్ చేస్తుంది... ఈ సందర్భంగా "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్ మాట్లాడుతూ బత్తుల పల్లి క్లస్టర్ పరిధిలో ఉన్నటువంటి ఈశ్వర గూడెం,బత్తుల పల్లి,కార్లయి, గోపాలపురం,తాటి వారి వేంపల్లి, మాసం పల్లి,బక్కచింతల పల్లి, వెలుబెల్లి,దొర వారి వేంపల్లి గ్రామాల ఆదివాసీ రైతులు ఎక్కువ గ మొక్క జొన్న పంట పై ఆధారపడి జీవనం కొనసాగించడం జరుగుతుంది... మొక్క జొన్న పంట చేతికి వచ్చాక దాళారులు ఆదివాసీ గూడలాలోకి చేరి ప్రభుత్వం అందించే ధర కాకుండా తక్కువ రేటు తో కొనుగోలు చేస్తూ అమాయకులు అయిన ఆదివాసీ రైతులను మోసం చేసి వాళ్ళ కష్టాన్ని దోచుకుంటున్నారు... ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు స్పందించి బత్తుల పల్లి క్లస్టర్ పరిధిలో ఉన్న ఆదివాసీ రైతంగాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదివాసీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలనీ ప్రభుత్వ న్ని డిమాండ్ చేశారు... కార్యక్రమం లో "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల నాయకులు ఈసం వెంకన్న రైతులు ఈసం వెంకటయ్య బత్తుల పల్లి గ్రామ పటేల్, ఇర్ప వెంకన్న, కల్తీ వీర స్వామి (బొట్టు), మొగిలి పెల్లి కొమ్మయ్య,తుర్సక్రిష్ణ,తుర్స రాంబాబు, వట్టం సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోలీస్ 100 టోల్ ఫ్రీ సేవలను వినియోగించుకోవాలి




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పట్టణానికి చెందిన సమాజ సేవకులు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు అయిన "బెజ్జంకి ప్రభాకర్" ను బాలల హక్కుల, బాలల సమస్యల పరిష్కారం, బాలల సమగ్ర పరి రక్షణ కొరకు చేస్తున్న నిరంతర కృషి కి గుర్తు గా స్థానిక మదర్స్ ల్యాండ్ హైస్కూల్ యాజమాన్యం తరపున పాఠశాల కరెస్పాండంట్ పాశికంటి రమేష్ మరియు ప్రిన్సిపాల్ నవిత లు శాలువా, షీల్డ్ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" మాట్లాడుచు పిల్లలు దేవుని ప్రతిరూపాలని అలాంటి బాలలకు సేవ చేయడం అదృష్టం గా భావిస్తున్నట్లు తెలియజేశారు.అభం శుభం తెలియని చిన్నారి బాలలు ప్రతీ రోజు ఏదో ఒక మూల వేధింపులకు, హింస లకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలల కొరకు ప్రత్యేకమైన బాలల చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఆపద సమయంలో "చైల్డ్ హెల్ప్ లైన్-1098 మరియు పోలీస్ -100" టోల్ ఫ్రీ నంబర్స్ ను వినియోగించుకోవాలని కోరినారు. ప్రతీ ఒక్కరు బాలల రక్షణకు, బాలల సేవలకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతకై పోలీసుల అవగాహన

- సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై ఏ.హెచ్.టి.యు ప్రత్యేక అవగాహన
- ఏ సమస్య వచ్చినా వెంటనే డయల్ 100 ను సంప్రదించండి
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్, నవంబర్ 21(తెలంగాణ సేన న్యూస్) :** నిర్మల్ జిల్లా: సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చించోలి(బి) గ్రామంలోని జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు,జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశానుసారం శుక్రవారం రోజు షి టీమ్, భరోసా అధికారులు, సిబ్బంది కలిసి ఏ హెచ్ టియు (అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ) ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, ఫాక్సో చట్టం, షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్, ఆన్లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి సవివరంగా అవగాహన కల్పించారు. అంతే కాకుండా ఈవ్ టీజింగ్ (వేధింపులు) నివారణ %-% పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను పూర్తిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక




**ముధోల్:21నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేష్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రాజేశ్వర్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తెలిపారు. ఇటీవల ఉట్నూర్ జోనల్ స్థాయి ఖో ఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచారన్నారు. ఈనెల 23న యాదాద్రి జిల్లా భువనగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు విద్యార్థి ఎంపిక కావడంతో పీఈటీలు సంజు, శ్రీకాంత్, ఉపాధ్యాయులు రవికుమార్, సురేష్ లు అభినందించారు.

# రూ.20 లక్షల ప్రెసిడెంట్ కాపీ అందజేత



**ముధోల్:21నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాల ప్రహరీకి నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి తెలిపారు. శుక్రవారం భైంసా పట్టణంలోని ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి భోస్లే నారాయణరావు పటేల్ చేతుల మీదుగా ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 20లక్షల ప్రొసీడింగ్ కాపీని మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎస్.కే నజీమ్ కు అందజేశారు.గత మూడు సంవత్సరాలుగా పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు ఎదుర్కొన్నారన్నారు. ఈ విషయాన్ని ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి భోస్లే నారాయణరావు పటేల్ దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరయ్యాయన్నారు.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, నారాయణరావు పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన విద్య అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పనకు ఎంతో కృషి చేస్తుందనని పేర్కొన్నారు.

# చెకుముకి సంబరాలు



**కొత్తగూడ తెలంగాణ సేన :**మండల స్థాయి "చెకుముకి " విజేతలు జన విజ్ఞాన వేదిక వారు ప్రతి విద్యా సంవత్సరం నిర్వహించే చెకుముకి సంబరాలను కొత్తగూడ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జె వి వి కొత్తగూడ మండలం అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజం లోని మూఢచారాలను రూపు మాపడానికి, శాస్త్రీయ దృక్పధం,శాస్త్రీయ ఆలోచనలను అభివృద్ధి పరచడానికి, ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలాంబన కోసం సైన్స్ అంటూ అలుపెరుగని పోరాటం చేస్తుందని అందుకే ప్రతి విద్యార్థి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని రాసి శాస్త్రీయ దృక్పధం ను అభివృద్ధి పరుచుకోవాలన్నారు. తదనంతరం చెకుముకి సైన్స్ సంబరాలుకు ముఖ్య, విశిష్ట అతిధులుగా వచ్చిన వారిచేత చెకుముకి ప్రశ్న పత్రాలను లాంచింగ్ చేయించి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించడం జరిగింది. ఈ మండల స్థాయి చెకుముకి పరీక్షల్లో విజేతలుగా నిలిచిన వారు రెసిడెన్సీయల్ విభాగం ఇంగ్లీష్ మీడియం నుండి మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ కు చెందిన విద్యార్థుల టీం వి శివుడు టెన్త్ క్లాస్, డి సందీప్ 9 వ తరగతి, యచ్ జగదీష్ ఎనిమిదవ తరగతి,అలాగే జిల్లా పరిషత్ విభాగం ఇంగ్లీష్ మీడియం నుండి జడ్ పి యచ్ యస్ ఎదుళ్లపల్లి పాఠశాల కు చెందిన వి చరణ్, ఎ క్రిస్టు, ఎ హేమంత్ అలాగే తెలుగు మీడియం రెసిడెన్సీయల్ విభాగం నుండి కొత్తగూడ కేజీబివి బాలికల నుండి ఎ శ్రావ్య, సి యచ్ చరణ్య, టి. లక్ష్మీ ప్రసన్న లు విజేతలుగా నిలిచారు, వీరు జిల్లా స్థాయి చెకుముకి పరీక్షలకు హాజరు కావలసి ఉంటుంది. ఈ కార్యక్రమం లో కొత్తగూడ యం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ గంగారం యం ఈఓ అరోజు రమాదేవి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ తేజవత్ కల్పన , జి జేసి ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న , కొత్తగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇమ్మడి రాజకుమార్ , స్పోర్ట్స్ స్కూల్ ఇంచార్జి యచ్ యం వాసం రాజమ్మ , జె వివి అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య , చెకుముకి కన్వీనర్ డాక్టర్ వాసం వీరాస్వామి , వాసం రమణి , కవిత సక్కు బాయి ు పెనుక రామస్వామి గారు, వాసం వీరాస్వామి , కొప్పుల వెంకటేష్ పాల్గొన్నారు.

# సిఐ ని సస్పెండ్ చేయాలి

## విద్యార్థి సంఘాలు డిమాండ్



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** విద్యార్థి సంఘాల నాయకుల పై భౌతిక దాడులు చేసిన సీఐని తక్షణమే సస్పెండ్ చేయాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ గురువారం రోజున కలెక్టర్ ఆఫీస్ లో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల తీరుతనుల పైన కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడానికి వెళ్లిన విద్యార్థి సంఘ నాయకులపై సీఐ భౌతిక దాడులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలపై ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు మాట్లాడిన తీరుతెనుల గురించి కలెక్టర్ గారి దగ్గరికి వెళ్లి చెప్పడానికి ప్రయత్నించిన విద్యార్థి సంఘాలను పట్టించుకోకపోగా సుమారు నాలుగు గంటల పాటు ఆఫీసు నందు నిలబెట్టడం సరికాదన్నారు కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం పోలీసులు జోక్యం చేసుకొని విద్యార్థి సంఘాల నాయకుల పైన ఇష్టానుసారం భౌతిక దాడులు చేస్తూ పిడుగులు గుద్దుతూ స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ ప్రజాస్వామ్యంలో పోలీసులు ఏ విధంగా వ్యవహరించడం ఏమాత్రం సరికాదన్నారు ఇక మీదనైనా ప్రజా పాలన ప్రజాస్వామ్యంలో నిబద్ధతగా ఉండాలని అన్నారు అదేవిధంగా భౌతిక దాడులకు దిగిన సిఐని తక్షణమే సస్పెండ్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ మహేష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# మౌలానా ఆజాద్ మాఫ్ కరో

## దేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం జన్మదినోత్సవం సందర్భంగా మైనారిటీ గురుకుల పాఠశాలలో డిస్కో డాన్సులు...

## విద్యార్థులతో సినిమా పాటలతో నృత్యాలు చేయించిన మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

## అబుల్ కలామ్ దేశానికి చేసిన సేవలు వివరించే బదులు

## డిస్కో డాన్సులు వెయించిన ప్రిన్సిపాల్

## ముక్త కంఠంతో జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి కలామ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మౌలానా మాఫ్ కరో అంటూ వేడుకోలు




**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 21:** న్యూస్: ఈనెల 11 తేదిన భారత తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం, మరియు మైనారిటీ హక్కుల దినోత్సం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల యందు ఆయన జన్మదినోత్సవం, విద్యా దినోత్సవం , మైనార్టీల హక్కుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు.. గాడి తప్పారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను వివరించేందుకు, త్యాగనిరుతిని, క్విజ్ లు , వ్యాసరచన పోటీలు విద్యార్థులకు వివరించే బదులు, విద్యార్థులతో సినీ పాటలతో డిస్కో డాన్సులు వేయించడం పట్ల ముస్లిం మైనారిటీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని శుక్రవారం నాడు మధ్యాహ్నం మౌలానా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మౌలానా మాఫ్ కరో అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ముస్లిం మైనారిటీ అసోసియేషన్ బాధ్యులు మహమ్మద్ వాహెద్ , అడ్వకేట్ అబ్దుల్ రహీం పటేల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాందేయవాదిగా, ఒక గొప్ప మానవతా మూర్తిగా, విద్యావంతుడిగా, దేశానికి ఆయన చేసిన సేవలు గొప్పవని అన్నారు. కానీ ఆయన జన్మ దినోత్సవ సందర్భంగా ఒక ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క జీవిత సారాంశాన్ని తెలపకుండా విద్యార్థులతో డిస్కో డ్యాన్స్ లు, అసభ్యకరమైన పాటలతో నృత్యాలు చేయించిన ప్రిన్సిపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. వెంటనే జరిగిన ఘటనపై కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇమామ్ పాషా, ఎండి మహమూద్, ఆరిఫ్, అహమ్మద్, ఉస్మాన్, నయీమ్, అమీర్, పాషా, మున్నా తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో ఉన్నారు.

# ఏడు కొండలు - ఏడు బ్రాండ్లు - విశేష ఆదరణ

## స్వామికి అలంకరించిన పూలతో అగరుబత్తీలు

## అంచనాకు మించి భక్తుల నుంచి డిమాండ్



కలియుగ ప్రత్యక్ష దైవ దర్శనానికి దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తుతారు. తిరుమల శ్రీవారి అలయ ప్రాంగణం నిత్యం దైవ నామస్మరణతో మారుమోగుతుంది. భక్తుల మదిలో తిరుమల శ్రీవారి స్థానం ఎంతో ప్రత్యేకం. తిరుమల శ్రీనివాసుడి ప్రసాదం లడ్డూకు అభిమానులెందరో. వేంకటేశ్వర స్వామి ఆస్థానంలో ప్రతీదీ పరమపవిత్రంగా కొలుస్తారు భక్తులు. అయితే వేంకటేశ్వరుడి పూజకు నిత్యం ఎన్నో రకాల పువ్వులను వినియోగిస్తారు. ఆ తర్వాత వాటిని ఏం చేస్తారో మీకు తెలుసా?. స్వయంగా స్వామి వారి సేవలో వినియోగించిన పుష్పాలన్నింటితో సుగంధ పరిమళాలు వెదజల్లే అగరబత్తీలుహగా మలుస్తున్నారు.దేవుడికి అర్చన చేసిన పూలను అర్చకులు భక్తులకు ప్రసాదంగా ఇస్తే కళ్లకు అద్దుకొని స్వీకరిస్తారు. సాక్షాత్తు దేవదేవుడైన కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామికి అలంకరించిన పూలమాలలతో అగరబత్తీలు తయారు చేస్తే వాటి పవిత్రత గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎస్వీ గోసంరక్షణ శాలలోని తిరుమల తిరుపతి దేవస్థాన (దర్శన్) కేంద్రంలో తయారు చేస్తున్న ఏడు రకాల అగరబత్తీలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.అగర బత్తీల పేర్లలోనూ దైవత్వమే : ఏడు కొండలను ప్రతిబింబించేలా అగర బత్తీలకు తందనాన, దివ్యపాద, అభయహస్త, దృష్టి, సృష్టి, ఆకృష్టి, తుష్టి అనే పేర్లు పెట్టారు. ఒక్కో రకం అగరబత్తీకి ఒక్కో రకం పువ్వును వినియోగిస్తారు. వీటికి విపరీతంగా ఆదరణ ఉండడంతో అనుబంధ ఆలయాలతోపాటు, తెలంగాణ, చెన్నై, బెంగళూరు రాష్ట్రాల్లోని తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయాల్లోనూ విక్రయిస్తున్నారు.ఉత్పత్తి సరిపోక 2023లో మరో యూనిట్ : ప్రారంభించిన రెండేళ్లలోనే భక్తుల డిమాండుకు తగ్గట్టు ఉత్పత్తి చేయలేకపోయారు. స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులు 2023లో మరో యూనిట్‌ను ప్రారంభించారు.

**మహిళలే ఎక్కువ :** ఈ యూనిట్ల వల్ల వేల మంది ఉపాధి పొందుతున్నారు. అగర్‌బత్తీ కేంద్రంలో మొత్తం 150 మంది పని చేస్తుండగా అందులో 128 మంది మహిళలే ఉండటం గమనార్హం. రోజుకు వంద గ్రాముల ప్యాకెట్లు 27వేల వరకు తయారుచేస్తున్నారు.

**రోజుకు ఉత్పత్తి : 27 వేల ప్యాకెట్లు**

**ఆదాయం నెలకు : రూ. 4 కోట్ల నుంచి రూ.5 కోట్లు**

ఎల్‌ఎస్‌నగర్ సమీపంలోని ఎస్వీగోసంరక్షణ శాల ప్రాంగణంలో 2021లో సెప్టెంబరు 13న దర్శన్ ఇంటర్నేషనల్, బెంగళూరు సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం అగరబత్తీల తయారీ కేంద్రం ఏర్పాటు చేశారు.

**తయారీ ఇలా :** ఏరోజుకారోజు స్వామి, అమ్మవార్లకు అలంకరించి తీసేసిన పూలమాలలను అగరబత్తీ కేంద్రానికి తరలిస్తారు. అక్కడ ముందుగా పూలను మాల నుంచి వేరు చేసి జల్లెడపడతారు. తర్వాత ఓ యంత్రంలో వేసి వాటిని నిర్ణీత వేడిలో ఆరబెడతారు. ఆపై ఆరబెట్టిన పూలను పొడిచేసి, పలు మిశ్రమాలను కలిపి యంత్రాల్లో పోస్తారు. ఈ ప్రక్రియ పూర్తై యంత్రం నుంచి బయటకు వచ్చే పొడితో అగరబత్తీలు తయారుచేస్తున్నారు ఉద్యోగులు.

# విచారణ వేళ జగన్ బలప్రదర్శన

## కోర్టు ఆవరణలో 'రప్పా రప్పా' నినాదాలు

## మందీమార్బలంతో హైదరాబాద్ సీబీఐ ప్రధాన కోర్టులో హాజరైన జగన్

## వైఎస్సార్సీపీ అనుచరులను నియంత్రించలేక నానాతంటాలు పడ్డా పోలీసులు



యూరప్ పర్యటనకు అనుమతి ఇస్తూ విధించిన షరతుల్లో భాగంగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి, అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడైన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం హైదరాబాద్ సీబీఐ ప్రధాన కోర్టులో మందీమార్బలంతో హాజరయ్యారు. బేగంపేట నుంచి నాంపల్లిలోని సీబీఐ కోర్టు వరకు అనుచరులతో ర్యాలీగా వచ్చారు.రాజకీయ బలప్రదర్శనలా సాగిన ఈ ర్యాలీలో ఆయన అనుచరులు బేగంపేట వద్ద, కోర్టు బయట నినాదాలతో హోరెత్తించారు. భవిష్యత్తులో తాను మళ్లీ కోర్టుకు రావాల్సి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో చూపించాలన్నట్లుగా ఆయన బలప్రదర్శన సాగింది. జగన్ తరచూ బెంగళూరు వెళ్తున్నా, విజయవాడలోని సొంత ఇంటికి వెళ్తున్నా ఎప్పుడూ కనిపించని హడావుడి ఇప్పుడు కోర్టుకు వస్తున్నప్పుడు మాత్రం భారీగా కనిపించింది.

**కార్యకర్తలను నియంత్రించలేక నానాతంటాలు :** పోలీసులను తోసుకుంటూ కార్యకర్తలు పోటీపడ్డారు. వాళ్లను నియంత్రించలేక పోలీసులు నానాతంటాలు పడాల్సి వచ్చింది. అక్కడ ఉన్న పూలకుండీలు పగిలిపోయాయి. మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, పేర్ని నాని తదితరులు వచ్చారు. ధర్మాన కోర్టు ఆవరణలోకి రాగా, పేర్ని నానిని గేటు లోపలికి అనుమతించలేదు. కోర్టుకు కొంతదూరంలోనే అన్ని వాహనాలనూ పోలీసులు ఆపేశారు. జగన్‌కు చెందిన రెండు వాహనాలనే లోపలికి అనుమతించారు.కోర్టు ఆవరణలోనూ న్యాయవాదులు జగన్‌ను కలవడానికి పోటీపడ్డారు. పలువురు న్యాయవాదులు విజయవాడ నుంచి కోర్టుకు వచ్చారు. కేసులు లేని న్యాయవాదులూ కోర్టు లోపలికి వచ్చారు. కోర్టు హాలు నుంచి జగన్ బయటకు వచ్చినప్పుడూ తోపులాటలు జరిగాయి. జగన్‌ను కలవడానికి, కరచాలనం చేయడానికి, సెల్ఫీలు తీసుకోవడానికి న్యాయవాదులు పోటీపడ్డారు. పోలీసులు వారిని నియంత్రించలేకపోయారు. అనుచరులే జగన్ చుట్టూ నిలబడి బయటకు తీసుకెళ్లారు.

**చెప్పాల్సిందేమీ లేదన్న జగన్ :** యూరప్ పర్యటనకు అనుమతి సందర్భంగా విధించిన షరతుల మేరకు జగన్ గురువారం సీబీఐ ప్రధానకోర్టు ముందు హాజరయ్యారు. కోర్టు హాలులోకి జగన్ వచ్చే సమయానికి అక్రమాస్తుల వ్యవహారంలో భాగమైన దాల్మియా కేసులో వాదనలు కొనసాగుతున్నాయి. జగన్ రాకతో న్యాయవాది వాదనలు నిలిపివేస్తాననగా న్యాయాధికారి డాక్టర్ టి.రఘురాం నిరాకరించడంతో వాదనలు కొనసాగాయి.సుమారు 15-20 నిమిషాలు కోర్టు లోపల జగన్ కూర్చున్నారు. అనంతరం ఆయన తరపు న్యాయవాది జి.అశోక్‌రెడ్డి హాజరు మెమోను జడ్జికి అందజేశారు. యూరప్ పర్యటన సందర్భంగా విధించిన షరతుల మేరకు కోర్టు ముందు హాజరైనట్లు చెప్పారు. జగన్ అక్టోబరు 19న తిరిగి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌ను ఉద్దేశించి చెప్పుకోవాల్సింది ఏమైనా ఉందా అని న్యాయాధికారి ప్రశ్నించగా లేదని ఆయన బదులిచ్చారు. దీంతో పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ జడ్జి ఉత్తర్వులు జారీచేశారు.

**కోర్టు హాలులో సునీత:** జగన్ కోర్టు హాలులోకి వచ్చిన సమయంలో మాజీమంత్రి వివేకా కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి అదే కోర్టు హాలులో ఉన్నారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగించాలంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉండటంతో ఆమె హాజరయ్యారు.

**సీఎం సీఎం - రప్పా రప్పా నినాదాలు :** హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు జగన్ వస్తుండడంతో కోర్టుకు దారితీసే నాంపల్లి మార్కెట్ చౌరస్తా, రెడ్‌హిల్స్ చౌరస్తా, దేవీబాగ్ ఏరియా, ఖైరతాబాద్ దారి, బజార్‌ఘాట్ నుంచి షార్ట్ రూట్‌లన్నింటినీ ఉదయమే పోలీసులు బారికేడ్లతో మూసేసి వాహనాలు, పాదచారుల రాకపోకలను నిరోధించారు. జగన్ కాన్వాయ్ కోర్టుకు చేరుకోవడంతోనే అప్పటికే రోడ్లకు ఇరువైపులా గుంపులుగా నిల్చున్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. కోర్టులో విచారణ కొనసాగుతుండగా వెలుపల వైఎస్సార్సీపీ కార్యకర్తలు 'సీఎం సీఎం' 2029లో 'రప్పా రప్పా' అంటూ నినాదాలు చేశారు.

# 'గూగుల్' కోసం భూసేకరణ వేగవంతం

## ఎకరానికి రూ.40 లక్షలు, 20 సెంట్ల భూమి

## రేపటి నుంచే రైతుల ఖాతాల్లోకి పరిహారం సొమ్ము

## ప్రభుత్వం పరిహారం పెంచడంతో స్వచ్ఛందంగా ముందుకొస్తున్న రైతులు




విశాఖకు విచ్చేస్తున్న గూగుల్ కోసం భూసేకరణను ప్రభుత్వం వేగవంతం చేసింది. డిమాండ్ మేరకు పరిహారం పెంచడంతో భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. ఇప్పటికే 60 శాతం మందికి పైగా అంగీకారం తెలిపారు. ఎకరానికి 40 లక్షల రూపాయల వరకు పరిహారం, 20 సెంట్ల భూమి ఇచ్చేందుకు సర్కార్ అంగీకరించింది. రేపట్నుంచే రైతుల ఖాతాల్లోకి పరిహారం సొమ్ము జమ చేయనుంది.గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలోని తర్లువాడలో భూసేకరణ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. ప్రభుత్వం అక్కడి భూముల రిజిస్ట్రేషన్ విలువ రూ.20 లక్షలకు పెంచి, రైతులకు ఎక్కువ మొత్తం పరిహారం వచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిస్తున్నారు. భూమిలివ్వకుండా అడ్డంకులు సృష్టించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నప్పటికీ వాటిని లెక్క చేయకుండా ఇప్పటికే 60 శాతం మందికి పైగా రైతులు అంగీకార పత్రాలు అందజేశారు.గూగుల్‌కు భూములు ఇచ్చేందుకు ఆమోదపత్రాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అందిస్తున్న ఆనందపురం వైఎస్సార్సీపీ ఎంపీపీ తండ్రి మజ్జి వెంకట్రావు, తదితరులు, చిత్రంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ భూములిస్తున్నవారికి ప్రభుత్వం తాజాగా పెంచిన ప్రయోజనాల గురించి వివరించేందుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ విశాఖపట్నంలోని సర్క్యూట్‌హౌస్‌లో గురువారం నిర్వహించిన సమావేశానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వైఎస్సార్సీపీ ఎంపీపీ మజ్జి శారద తండ్రి, తర్లువాడ మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు కూడా సమావేశానికి హాజరై ఆమోదపత్రం అందజేయడం విశేషం. భూములిచ్చిన రైతుల ఖాతాల్లో శనివారం నుంచి పరిహారం మొత్తాన్ని ప్రభుత్వం జమ చేయనుంది.

**రిజిస్ట్రేషన్ విలువ రూ.20 లక్షలకు పెంపు :** ప్రభుత్వం గూగుల్ కోసం 308.657 ఎకరాల్ని కేటాయిస్తోంది. ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో ఈ భూములు సేకరించి గూగుల్‌కు కేటాయించబోతున్నారు. వాటిలో 204 ఎకరాల వరకు డీపట్టా, శివాయ్ జమేదార్, రికార్డుల్లోకి ఎక్కని శివాయ్ జమేదార్ భూములున్నాయి. అక్కడ భూముల రిజిస్ట్రేషన్ విలువను డీ పట్టా భూములకు ఎకరానికి రూ.17 లక్షలు, రికార్డుల్లోకి ఎక్కని శివాయ్ జమేదార్ భూములకు ఎకరానికి రూ.8.5 లక్షలుగా తొలుత నిర్ణయించారు.తాజాగా రైతుల డిమాండ్ మేరకు డీ పట్టా భూముల రిజిస్ట్రేషన్ విలువ ఎకరానికి రూ.20 లక్షలకు, రికార్డుల్లోకి ఎక్కని శివాయ్ జమేదార్ భూములకు ఎకరానికి రూ.10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులిచ్చింది. అయితే తమ భూమికి ఎకరానికి 20 సెంట్ల చొప్పున తర్లువాడ సమీపంలోనే భూమి కేటాయించాలని, మిగతా భూమికి పరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. దానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. అంటే ఎకరం భూమి ఇచ్చిన రైతుకు 80 సెంట్లకు పరిహారం చెల్లించి, 20 సెంట్ల భూమి కేటాయిస్తారు.

**3 సెంట్ల ఇళ్ల స్థలం కూడా :** తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు భూములిచ్చిన రైతుల ఖాతాల్లో శనివారం నుంచి పరిహారం జమ కానుంది. డీపట్టా రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన రిజిస్ట్రేషన్ ధరకు రెండున్నర రెట్లు, ఆక్రమణదారులకు (రికార్డుల్లోకి ఎక్కని శివాయ్‌జమేదార్ భూములు) నిర్ణయించిన ధర ప్రకారం పరిహారం జమవుతుంది. దీంతోపాటు భూములిచ్చిన రైతులకు 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలం, ఫలసాయం కోల్పోయిన కుటుంబాలకు వాణిజ్య సముదాయం నిర్మించి వ్యాపారాలు చేసుకునే సదుపాయం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారు. అయితే ఇళ్ల స్థలాన్ని 5 సెంట్లకు పెంచాలని, నైపుణ్య శిక్షణ కేంద్రం, స్కూల్‌కు గతంలో భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును రైతులు కోరారు. సీఎం దృష్టికి తీసుకెళతామని ఆయన చెప్పారు.

**రైతుల్ని తప్పుదోవ పట్టిస్తే ఊరుకోం:** కొందరు దళారులు తమ వద్దకు వచ్చి రెండెకరాలకు 55 సెంట్లు అభివృద్ధి చేసిన భూమి, రూ.1.15 కోట్ల నగదు ఇస్తామని మభ్యపెడుతున్నారని గురువారం జరిగిన సమావేశంలో కొందరు రైతులు చెప్పారు. అంగీకరిస్తే ఒక్క రోజులోనే 50 శాతం మొత్తం ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారన్నారు. గతంలో కొందరు తమకు తెలియకుండా తమ పేరు మీద ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసులు కూడా వేశారని చెప్పారు. దీనిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆర్డీవో సంగీత్ మాథుర్ తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ కోసం ప్రభుత్వానికి భూములివ్వద్దని, వాటికి తాము ఎక్కువ ధర చెల్లిస్తామని రైతుల్ని తప్పుదోవ పట్టిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పోలీసులను ఆదేశించారు.

# హైదరాబాద్ మెట్రో స్వాధీనానికి ముహూర్తం!



హైదరాబాద్ మెట్రో రైలుకు రాబోయే మార్చి నెల ఎంతో కీలకంగా మారనుంది. మార్చి 31 లోగా మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. రెండోదశలో విస్తరణ ప్రతిపాదనల్లో సాధ్యాసాధ్యాలు పరిశీలించి మార్చిలోపు అనుమతులపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం చెబుతోంది. మెట్రోరైలు2(ఏ)లో 5 మార్గాలు ఉన్నాయి. 2(బి)లో 3 మార్గాలు ఉన్నాయి. ఈ రెండు మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి భాగస్వామ్యంలో నిర్మించాలని నిర్ణయించారు. అనుమతుల కోసం కేంద్రానికి రాష్ట్ర సర్కారు ప్రతిపాదనలు పంపింది.

**తొలగిన ప్రతిష్ఠంభన :** మొదటిదశ మెట్రోను నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోతో జరిగిన చర్చల్లో ప్రాజెక్టును సర్కారుకు స్వాధీనం చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు చెప్పింది. దీంతో ప్రతిష్ఠంభన తొలగింది. ఇలా స్వాధీనం ప్రక్రియను మార్చి 31 వరకు పూర్తి చేసేందుకు చర్యలను తీసుకోనుంది.

**కేంద్రమంత్రి వ్యాఖ్యలతో క్లారిటీ :** రాష్ట్ర ప్రభుత్వం 8 మార్గాల్లో విస్తరణకు ప్రతిపాదించింది. అనుమతులు ఇవ్వాలని కోరుతోంది. హైదరాబాద్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ మీడియాతో మాట్లాడుతూ, మార్చిలోపు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈలోపే టోకోవర్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే హైదరాబాద్ మెట్రోకి రూ.13 వేల కోట్ల రుణాలు ఉన్నాయి. అయితే ఇక్కడ సాంకేతిక అవరోధాలు ఎన్నో ఉన్నాయి.

**ఎంఎంటీఎస్ రైళ్ల కష్టాలు :** సికింద్రాబాద్, సనత్‌నగర్, ఖైరతాబాద్, సుచిత్ర, అల్వాల్, ఘట్‌కేసర్, మల్కాజిగిరి నుంచి ఐటీ ఉద్యోగులు ఎంఎంటీఎస్‌లో రాకపోకలు సాగిస్తుంటారు. తిరుగు ప్రయాణంలో సరిపడా రైళ్లు అందుబాటులో ఉండటం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా 15 కోచ్?ల మెమూ రైళ్లు, 10 నుంచి 15 నిమిషాల ఫ్రీక్వెన్సీని అమలు చేస్తే ప్రయాణికుల సంఖ్య అనేది పెరిగే అవకాశం ఉంది.

**15 కోచ్‌లతో ఎంఎంటీఎస్ రైళ్లు :** ప్రస్తుతం ఎంఎంటీఎస్ 12 కోచ్?ల సామర్థ్యం(3500 నుంచి 3800 మంది), అదే 15 కోచ్?లున్న మెమూ రైలు సామర్థ్యం 4500 నుంచి 5000 మంది వరకు(ఇందులో స్టాండింగ్? సహా). అలా కోచ్?లను పెంచడం వల్ల 30 నుంచి 40 శాతం అధిక సామర్థ్యం పెరుగుతుంది. దీంతో రద్దీని నియంత్రించడంతో పాటు ఫ్రీక్వెన్సీ పెరగనుంది. అలాగే రైల్వే ప్రజా రవాణా మెరుగుపడనుంది. ప్రస్తుతం లింగంపల్లి నుంచి ఫలక్‌నుమాకు ప్రతి 15 నుంచి 20 నిమిషాలకో రైలు నడుస్తోంది. ఈ సమయాన్ని 10 నిమిషాలకు తగ్గిస్తే మెరుగైన సేవలు అనేవి అందనున్నాయి. ఫలక్‌నుమా-లింగంపల్లి మార్గంలో రద్దీ : ఫలక్‌నుమా-లింగంపల్లి మార్గంలో నడిచే ఒక్కో ఎంఎంటీఎస్ రైలులో నిత్యం 3 వేల నుంచి 4 వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. ఇంత డిమాండ్ ఉన్నా ఆయా మార్గాల్లో రైళ్లు నడపడం లేదు. దీంతో చాలా మంది ప్రత్యామ్నాయాలను ఎంచుకొని ట్రాఫిక్ నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ మార్గంలో రైళ్లు నడపాలని ప్రయాణికులు సైతం కోరుకుంటున్నారు.

# ఫోన్‌లో మాట్లాడుతుండగా భవనంలో మంటలు

## అమెరికాలో హైదరాబాద్ విద్యార్థికి తీవ్ర గాయాలు

## ఫ్లోరిడాలో మాస్టర్స్ చదువుతున్న మహమ్మద్ ఆమిర్ హుస్సేన్

## ఎమర్జెన్సీ వీసా కోసం అమెరికా కాన్సులేట్‌కు తల్లిదండ్రుల విజ్ఞప్తి

## విద్యార్థికి సాయం చేయాలంటూ కేంద్రమంత్రి జైశంకర్‌కు ఎంబీటీ నేత లేఖ



అమెరికాలో చదువుకుంటున్న హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఫ్లోరిడాలో నివసిస్తున్న మహమ్మద్ ఆమిర్ హుస్సేన్ (23) ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, అతడి ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ కుమారుడి వద్దకు వెళ్లేందుకు వీలుగా ఎమర్జెన్సీ వీసా జారీ చేయాలని అమెరికా కాన్సులేట్‌ను వేడుకుంటున్నారు.నగరంలోని అంబర్‌పేట, తూరబ్‌నగర్‌కు చెందిన ఆమిర్ 2023లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో మాస్టర్స్ చేసేందుకు అమెరికా వెళ్లాడు. గురువారం అతను కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతుండగా, తాను నివసిస్తున్న 'సోషల్ సెమినోల్ ఎఫ్' భవనంలో మంటలు చెలరేగాయని గట్టిగా అరుస్తూ చెప్పాడు. ఆ వెంటనే అతడి ఫోన్ కాల్ కట్ అయింది.కొంతసేపటి తర్వాత ఆమిర్ స్నేహితుడు కల్యాణ్ ఫోన్ చేసి ఆమిర్‌ను తొలుత టలహాసీ మెమోరియల్ హెల్త్‌కేర్‌కు, అనంతరం గెయిన్స్‌విల్లేలోని యూఎఫ్ హెల్త్ షాండ్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపాడు. అప్పటి నుంచి ఆమిర్ ఆరోగ్యంపై ఎటువంటి సమాచారం అందకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై వారు ఎంబీటీ అధికార ప్రతినిధి అమ్జెద్ ఉల్లా ఖాన్‌ను ఆశ్రయించగా ఆయన కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు లేఖ రాశారు. వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం ద్వారా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబానికి తెలియజేయాలని కోరారు. కాలిన గాయాల నుంచి కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, ఈ క్లిష్ట సమయంలో కుమారుడికి తోడుగా ఉండేందుకు వీసా మంజూరు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నిఖత్ జరీన్‌కు స్వర్ణం.. సీఎం రేవంత్, కేటీఆర్ అభినందనలు

## ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో నిఖత్ జరీన్‌కు స్వర్ణ పతకం

## గ్రేటర్ నోయిడాలో జరిగిన 51 కేజీల విభాగంలో విజయం

## అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి, వెంకయ్య నాయుడు

## నిఖత్ విజయంపై కేటీఆర్, కవిత ప్రశంసల వర్షం



భారత స్టార్ బాక్సర్, తెలంగాణ తేజం నిఖత్ జరీన్ మరోసారి ప్రపంచ వేదికపై సత్తా చాటారు. గ్రేటర్ నోయిడాలో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో ఆమె స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. 51 కేజీల విభాగంలో అద్భుతమైన ప్రదర్శనతో విజేతగా నిలిచి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా నిఖత్‌పై రాజకీయ, క్రీడా ప్రముఖుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నిఖత్ జరీన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై మరోసారి దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని కొనియాడారు. నిఖత్ అసాధారణ విజయం యువతకు, వర్ధమాన క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఆమె భవిష్యత్ ప్రయత్నాల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, భారత బాక్సర్ల అపూర్వ విజయంతో దేశం గర్విస్తోందని అన్నారు. ముఖ్యంగా, తెలంగాణ బిడ్డ అయిన నిఖత్ జరీన్ తన అద్భుతమైన పంచ్‌లతో స్వర్ణం గెలవడంపై ప్రత్యేక అభినందనలు తెలిపారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా నిఖత్‌ను ప్రశంసించారు. "నీ కఠోర శ్రమ, అలుపెరగని పట్టుదల భారత్‌కు, తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్నాయి. పెద్ద కలలు కనే ఎంతో మంది యువతులకు నువ్వు స్ఫూర్తి" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. నిఖత్ అంకితభావం ప్రతి విజయంలో కనిపిస్తోందని కవిత కొనియాడారు.

# అవినీతికి అడ్డుకట్ట.. టీటీడీలో కొత్త బదిలీల విధానం

## టీటీడీ మార్కెటింగ్ విభాగం ప్రక్షాళనకు ధర్మకర్తల మండలి నిర్ణయం

## అవినీతి ఆరోపణల నేపథ్యంలో కఠిన నిబంధనల అమలుకు సిద్ధం

## విభాగంలో రెండేళ్లకు మించి సిబ్బంది ఉండకుండా బదిలీ రూల్

## ప్రతి మూడు నెలలకు ఒకసారి సరుకుల కొనుగోలుకు ప్రణాళిక

## శాలువాలు వంటివి నేరుగా స్థానికంగా కొనుగోలు చేసే యోచన




టీటీడీ అవినీతి ఆరోపణలకు కేంద్రంగా మారిన మార్కెటింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు ధర్మకర్తల మండలి నడుం బిగించింది. ఏటా సుమారు రూ. 700 కోట్లకు పైగా కొనుగోళ్లు జరిపే ఈ కీలక విభాగంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ఠమైన నిబంధనలను అమలు చేయాలని నిర్ణయించింది.గతంలో ఈ విభాగంలో జరిగిన అవకతవకలు, నాణ్యతలేని సరుకుల కొనుగోళ్లపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా రూ. 350 విలువ చేసే శాలువాలను రూ. 1,300కు కొనుగోలు చేసి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఈ నేపథ్యంలో విజిలెన్స్ విచారణ ఆధారంగా ఇప్పటికే కొందరు సిబ్బందిని బదిలీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

**రెండేళ్లకు మించి ఒకేచోట వద్దు..**

ఇందులో భాగంగా మార్కెటింగ్ విభాగంలో ఏ అధికారి లేదా సిబ్బంది అయినా రెండేళ్లకు మించి పనిచేయడానికి వీల్లేదు. రెండేళ్ల తర్వాత తప్పనిసరిగా వారిని బదిలీ చేయనున్నారు. అంతేకాకుండా ఈ విభాగంలోకి ఎవరినైనా నియమించే ముందు వారి గత పనితీరు, అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ నివేదిక తీసుకోవాలనే నిబంధన పెట్టారు.కొనుగోళ్ల ప్రక్రియలోనూ మార్పులు చేస్తున్నారు. ఇప్పటివరకు 10-15 రోజులకోసారి హడావుడిగా సరుకులు కొనుగోలు చేస్తుండగా, ఇకపై మూడు నెలలకు ఒకసారి టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా సరుకుల నిల్వ కోసం గోదాములను సిద్ధం చేసుకోవాలని బోర్డు అధికారులకు సూచించింది. అలాగే శాలువాల వంటివి మంగళగిరి వంటి స్థానిక ప్రాంతాల నుంచి నేరుగా కొనుగోలు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధనలను త్వరలోనే అమలు చేసి, మార్కెటింగ్ విభాగంలో పారదర్శకత తీసుకురావాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

## కలబందను ఇలా ఉపయోగిస్తే చాలు..

# మీ అందం మరింత రెట్టింపు అవుతుంది..!



చాలా మంది ఇళ్లలో కలబందను పెంచుకుంటారు. ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అలాగే సౌందర్య సాధన ఉత్పత్తుల్లోనూ కలబందను వాడుతారు. కలబందలో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని ఉపయోగించి చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. ఇది చర్మ కణాలను అభివృద్ధి చేస్తుంది. ఉన్న కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. కలబందలో సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. కనుక చర్మానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ, బి12 ఉంటాయి. అనేక మినరల్స్, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కలబందలో అధికంగా ఉంటాయి. ఇవన్నీ చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి.

### నేరుగా రాయవచ్చు..

కలబంద గుజ్జులో సహజసిద్ధమైన హైడ్రేటింగ్ గుణాలు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల అన్ని రకాల చర్మాలకు కలబంద ఎంతగానో పనిచేస్తుంది. ముఖ్యంగా సున్నితమైన లేదా ఇర్రిటేషన్ ఉన్న, ఎండ వల్ల కందిపోయిన చర్మాన్ని తిరిగి పూర్వ రూపం వచ్చేలా చేస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జును ఆకుల్లోంచి సేకరించాలి. దీన్ని మీ ముఖంపై నేరుగా అప్లై చేయాలి. మెడపై కూడా రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు వేచి ఉండాలి. లేదా రాత్రి పూట రాసి ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. మెడపై ఉండే నల్లదనం తగ్గుతుంది.

### నిమ్మరసంతో వాడితే..

కలబందలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు, నీరు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మానికి హాయి లభిస్తుంది. చర్మం త్వరగా మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో ఎరుపుదనం తగ్గిపోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మంపై నేరుగా కలబంద గుజ్జును రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజులో 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. మొటిమలను తగ్గించడంలోనూ కలబంద బాగానే పనిచేస్తుంది. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద రసంలో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని మొటిమలు లేదా మచ్చలపై రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమలు తగ్గిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.

### యవ్వనంగా కనిపించాలంటే..

కలబందను వాడడం వల్ల చర్మం తన సహజసిద్ధమైన సాగే గుణాన్ని అలాగే ఉండేలా చేస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. కలబంద గుజ్జులో కొన్ని చుక్కల విటమిన్ ఇ ఆయిల్‌ను కలిపి ముఖానికి మాస్క్ లా వేస్తుండాలి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖం కాంతివంతంగా మారుతుంది. కలబందను ఉపయోగించి ఫేస్ మాస్క్‌ను కూడా తయారు చేయవచ్చు. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జులో కొద్దిగా పసుపు వేసి కలపాలి. ఇందులోనే 1 టేబుల్ స్పూన్ పెరుగు లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ ప్యాక్ వల్ల ముఖంపై ఉండే మృత కణాలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ఇలా కలబందను ఉపయోగించి అందాన్ని మరింత మెరుగు పరుచుకోవచ్చు.

## అరటి కాడలను తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..? తెలిస్తే వెంటనే తింటారు..!

అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. అరటి పండ్లను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. అనారోగ్యం బారిన పడిన వారు శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే కేవలం అరటి పండ్లు మాత్రమే కాదు, అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. 100 గ్రాముల అరటి కాడలను తింటే సుమారుగా 16 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. కొవ్వులు, కొలెస్ట్రాల్, సోడియం అసలే ఉండవు. పిండి పదార్థాలు చాలా తక్కువగా కేవలం 2 గ్రాములు మాత్రమే ఉంటాయి. అరటి కాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. విటమిన్లు బి6, సి, బి3లతోపాటు పొటాషియం, క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల అరటి కాడలను కూడా రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### జీర్ణ సమస్యలకు..

అరటి కాడలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అరటి కాడలు ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తగ్గుతుంది. అరటి కాడలను తింటే అజీర్తి, అసిడిటీ, గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. పైల్స్ ఉన్నవారికి ఈ కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లను సైతం తగ్గిస్తాయి. అరటి కాడల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. కొవ్వు అసలే ఉండదు. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాడలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

### కిడ్నీ స్టోన్లు ఉంటే..

అరటి కాడ సహజసిద్ధమైన డై యురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. దీంతో మూత్రం ద్వారా వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు విసర్జించబడతాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడకుండా చూస్తుంది. కిడ్నీ స్టోన్లు లేదా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు, మూత్రంలో మంట వస్తున్నవారు అరటి కాడలను తింటుంటే చక్కని ఫలితం ఉంటుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల ఆహారం నెమ్మదిగా జీర్ణం అవుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి అరటి కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..



అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను మెరుగ్గా నిర్వహిస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు అరటి కాడలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. మన శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించేందుకు కూడా అరటి కాడలు పనిచేస్తాయి. వీటిని తింటుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## మార్కెట్ ఈ కాయలు ఎక్కడ కనిపించినా సరే..

# విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?



మార్కెట్‌లో మీరు అనేక రకాల కూరగాయలను చూస్తుంటారు. వాటిల్లో చౌ చౌ కూడా ఒకటి. వీటినే కయోట్ స్క్వాష్ అని కూడా పిలుస్తారు. తెలుగులో సీమ వంకాయలని అంటారు. ఇవి చూసేందుకు ఒక రకమైన జామకాయలను పోలి ఉంటాయి. అయితే ఇది కూరగాయ రకానికి చెందినది. దీన్ని కూరగా చేసుకుని తింటారు. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఈ క్రమంలోనే సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 1 కప్పు ఉడకబెట్టిన సీమ వంకాయలను తింటే సుమారుగా 39 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 9 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, కొవ్వు 0.5 గ్రాములు, ఫైబర్ 4 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిలో విటమిన్లు బి9, సి, కె, బి6, మాంగనీస్, కాపర్, జింక్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, ఫాస్ఫరస్, క్యాల్షియం కూడా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా విటమిన్ సి లభిస్తుంది. ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు కూడా వీటిల్లో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

### డయాబెటిస్ ఉంటే..

సీమ వంకాయల్లో పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం. వీటిని తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సాధారణ జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

### బరువు తగ్గేందుకు..


సీమ వంకాయల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు సీమ వంకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. వీటిని తింటే గర్భిణీలకు సైతం ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ కాయల్లో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. కనుక గర్భిణీలు వీటిని తరచూ తినాలి. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు చాలా శక్తివంతంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## ఎక్కువ మంది ఎడమ చేతికే వాచ్ ని ఎందుకు ధరిస్తారో తెలుసా..!



ప్రజలు తమ చేతి మణికట్టుకి వాచ్ ని ధరిస్తారు. ప్రతి ఒక్కరూ సర్వసాధారణంగా చేతికి వాచ్ ని ధరిస్తారు. ఇలా చేయడం అందం కోసం మాత్రమే కాదు.. ఫ్యాషన్ గా కనిపించడానికి కూడా.. అయితే ఎక్కువ మంది తమ ఎడమ చేతికి మాత్రమే వాచ్ ని ధరిస్తారు. ఎవరో కానీ కుడి చేతికి వాచ్ ని ధరించర. ఎప్పుడైనా ఎక్కువ మంది ఎడమ చేతికి వాచ్ ని ఎందుకు ధరిస్తారు? కుడి చేతికి ఎందుకు ధరించరు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఈ రోజు దీని గురించి ఆసక్తికరమైన సమాచారాన్ని తెలుసుకుందాం.. సమయం చాలా విలువైనది .. గడిచిపోయిన కాలం జీవితంలో ఎన్నటికీ తిరిగి రాదు. అందుకనే ఏపని మొదలు పెట్టినా.. తగిన సమయంలో పూర్తి చేయాలనీ.. అలా సమయం ఆదా చేసుకోవాలని.. భావిస్తారు. అందుకు సమయం తెలుసుకోవడానికి ప్రజలు తరచుగా గోడ గడియారం, వాచ్ వంటి వాటిని ఆశ్రయిస్తారు. తద్వారా కాలాన్ని చూస్తారు. సాధారణంగా సమయం తెలుసుకునేందుకు చేతికి గడియారం ధరిస్తారు. అయితే ఇప్పుడు వాచ్ సమయాన్ని తెలుసుకునేందుకు మాత్రమే కాదు.. ఫ్యాషన్‌లో ఒక భాగంగా భావించి ధరిస్తారు. అయితే ఎవరు ఎలా అంటే అవసరం కోసం అయినా, ఫ్యాషన్ కోసం మైనా వాచ్ ని ధరిస్తున్నా దానిని ఎడమ చేతికే ధరిస్తారు. అయితే ఇలా వాచ్ ని ఎడమ చేతికి మాత్రమే ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? దీని వెనుక ఉన్న కారణాన్ని తెలుసుకోండి. ఎడమ చేతికి వాచ్ పెట్టుకోవడానికి గల కారణం తెలుసా? కొంతమంది అంటే చాలా తక్కువ మంది తమ కుడి చేతికి వాచ్ ని ధరిస్తారు. అయితే ఎక్కువ మంది తమ ఎడమ చేతికి గడియారాలు ధరిస్తారు. దీని వెనుక ఒక ఆసక్తికరమైన కారణం ఉంది. అంటే ప్రజలు ఎక్కువగా తమ కుడి చేతిని పని కోసం ఉపయోగిస్తారు. దీంతో కుడి చేయి ఎక్కువగా బిజీగా ఉంటుంది. కనుక ఎడమ చేతిలో వాచ్ ని ధరించడం వల్ల మీ దినచర్యకు అంతరాయం కలగదు. అంతే కాదు. ఇలా చేయడం వలన వాచ్ సురక్షితంగా ఉంటుంది. అంతేకాదు రాయడం, టైప్ చేయడం వంటి రకరకాల పనులు చేయడానికి మీ కుడి చేతిని ఉపయోగించినప్పుడు.. ఎడమ చేతికి వాచ్ ధరించడం వల్ల సమయం చెప్పడం సులభం అవుతుంది. మరో శాస్త్రీయ కారణం ఏమిటంటే గోడపై వేలాడుతున్న గడియారంలోని 12 సంఖ్య పైకి ఉంటుంది. అదేవిధంగా ఎవరైనా ఎడమ చేతిలో గడియారాన్ని ధరిస్తే, 12 సంఖ్య పైకి ఉంటుంది. అయితే కుడి చేతికి వాచ్ ని ధరిస్తే, వాచ్ లో ఉండే సంఖ్యల క్రమం తారుమారు అవుతుంది. అప్పుడు వాచ్ లో సమయాన్ని చూసేందుకు ఇబ్బంది పడతారు.

# ఏడు రోజులు క్వారంటైన్..




వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజులపాటూ క్వారంటైన్‌కు తరలించనున్నట్లు ఇస్రో ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. జీరో గ్రావిటీలో గడిపి వచ్చిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.

### శుభాన్షు రికార్డు..

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా శుభాన్షు శుక్లాతోపాటు నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వస్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే. తిరుగు ప్రయాణం నేపథ్యంలో ఆదివారం అంతరిక్ష కేంద్రంలో ఫేర్‌వెల్ సెర్మనీ జరిపారు.

# వ్యాక్స్ వద్దు..



ఇప్పుడు చాలామంది ముఖంపై అవాంఛిత రోమాలతో బాధపడుతున్నారు. హార్మోన్లలో లోపాలు, ఇతర ఆరోగ్య కారణాలతో.. ఈ సమస్యబారిన పడుతున్నారు. వీటిని తొలగించుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది 'వ్యాక్స్' చేయించుకుంటున్నారు. అయితే.. వ్యాక్సింగ్ అనేది అన్నివేళలా మంచిదికాదని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. చర్మ తత్వాన్ని బట్టి వ్యాక్సింగ్‌ను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం అనేక సౌందర్య ఉత్పత్తుల సంస్థలు 'వ్యాక్స్ స్ట్రిప్స్'ను అందిస్తున్నాయి. అయితే, ఇవి సున్నితమైన చర్మం ఉన్నవారిలో తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తాయట. వ్యాక్సింగ్ వల్ల చర్మంపై దద్దుర్లు రావడం, ఎర్రగా మారడం, ముడతలు పడటంతోపాటు చర్మం మరింత సున్నితంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు ముఖమంతా కందిపోవడం, ర్యాషెస్ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. కాబట్టి బయట దొరికే ఫేషియల్ వ్యాక్స్, ఇంట్లో తయారుచేసుకున్న ప్యాక్స్ వేసుకునే ముందు.. చర్మ తత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. దేన్నయినా ముఖంపై అప్లయి చేసుకునే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.

# మౌలికం వృద్ధి సున్నా.. అక్టోబర్‌లో పడకేసిన కీలక రంగాలు





గత నెల దేశీయ మౌలిక రంగంలో వృద్ధిరేటు సున్నాకు పరిమితమైంది. గడిచిన 14 నెలల్లో 8 కీలక రంగాల పనితీరు ఇంత అధ్వానంగా ఉండటం ఇదే తొలిసారి. గురువారం విడుదలైన కేంద్ర గణాంకాల్లో అక్టోబర్‌లో కోర్ ఇండస్ట్రీస్ గ్రోత్ జీరో అని తేలింది. గడిచిన 14 నెలల్లో అత్యంత బలహీనంగత నెల దేశీయ మౌలిక రంగంలో వృద్ధిరేటు సున్నాకు పరిమితమైంది. గడిచిన 14 నెలల్లో 8 కీలక రంగాల పనితీరు ఇంత అధ్వానంగా ఉండటం ఇదే తొలిసారి. గురువారం విడుదలైన కేంద్ర గణాంకాల్లో అక్టోబర్‌లో కోర్ ఇండస్ట్రీస్ గ్రోత్ జీరో అని తేలింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాల్లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఉత్పాదకత వృద్ధిరేటు 3.3 శాతంగా ఉన్నది. అంతకుముందు నెల ఆగస్టులోనైతే 6.5 శాతంగా నమోదైంది. కానీ అక్టోబర్‌లో మాత్రం సున్నాకు దిగజారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు తర్వాత కీలక రంగాల్లో ఇదే అత్యంత పేలవమైన ప్రదర్శనగా నిలిచింది. నాడు మైనస్ 1.5 శాతంగా ఉన్నది.మళ్లీ ఆ తర్వాత ఇప్పుడే ఆ స్థాయికి వృద్ధిరేటు క్షీణించింది. ఇక నిరుడు అక్టోబర్‌లో 3.8 శాతంగా వృద్ధి కనిపించింది. ఈసారి వార్షిక ప్రాతిపదికన బొగ్గు ఉత్పత్తి 8.5 శాతం, విద్యుదుత్పత్తి 7.6 శాతం, సహజ వాయువు ఉత్పత్తి 5 శాతం, ముడి చమురు ఉత్పత్తి 1.2 శాతం చొప్పున పతనమైపోయింది. దీంతో పెట్రోలియం రిఫైనరీ ఉత్పాదకత 4.6 శాతం, ఎరువుల ఉత్పత్తి 7.4 శాతం, ఉక్కు తయారీ 6.7 శాతం, సిమెంట్ తయారీ 5.3 శాతం చొప్పున పెరిగినా సూచీ నిలబడలేకపోయింది.ఈ ఏప్రిల్-అక్టోబర్ వృద్ధిరేటు కూడా 2.5 శాతంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నిరుడు 4.3 శాతంగా ఉండటం గమనార్హం. ఏదిఏమైనా దేశీయంగా మొత్తం పారిశ్రామికోత్పత్తిలో ఈ 8 కీలక రంగాల వాటానే 40.27 శాతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో దేశ జీడీపీకి ఇది గట్టి దెబ్బగానే ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారిప్పుడు.

# 3000 జీఎస్టీ సంబంధిత ఫిర్యాదులు అందాయ్: నిధి ఖరే




జీఎస్టీ 2.0 అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్)కు 3000 ఫిర్యాదులు వచ్చాయని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే సోమవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తీసుకువచ్చి పన్ను రేట్లు తగ్గించిన విషయం తెలిసిందే."మాకు ఇప్పటి వరకు వినియోగదారుల నుంచి 3000 ఫిర్యాదులు వచ్చాయి. తగు పరిష్కారం కోసం, మేము వాటిని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్‌కు పంపుతున్నాం. తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను బదిలీ చేయకుండా, వినియోగదారులను తప్పుదారి పట్టించే డిస్కౌంట్ పద్ధతులు ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వాటిని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది. అంతేకాదు వివిధ రంగాల నుంచి వస్తున్న ఫిర్యాదుల గురించి స్పష్టంగా తెలుసుకునేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ), చాట్‌బాట్ టెక్నాలజీని ఉపయోగిస్తోంది." నిధి ఖరే, కన్స్యూమర్ అఫైర్స్ సెక్రటరీజీఎస్టీ 2.0 సంస్కరణలు చేపట్టి ప్రభుత్వం అనేక వస్తు, సేవలపై పన్నుల భారం తగ్గించింది. ముఖ్యంగా సామాన్య జీవులపై పన్నుల భారం తగ్గించే ప్రయత్నం చేసింది. అయితే రిటైలర్లు జీఎస్టీ రేటు తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా బదిలీ చేయకుండా మోసగించే అవకాశం ఉందనే ఆందోళనల నేపథ్యంలో ఫిర్యాదులు స్వీకరించే విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇది జీఎస్టీ 2.0 అమలును పర్యవేక్షించే వ్యవస్థలను బలోపేతం చేసింది.రేట్లు తగ్గించలేదని ఫిర్యాదులు!సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ 2.0 సంస్కరణలు అమలులోకి వచ్చాయి. ఒకప్పుడు ఉన్న 5, 12, 18, 28 శాతం శ్లాబుల స్థానంలో ఇప్పుడు 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే ఉంచారు. కేవలం కొన్నింటిని మాత్రమే 40 శాతం పన్ను బ్రాకెట్‌లో ఉంచారు. దీని వల్ల రోజువారీ వినియోగ వస్తువుల్లో దాదాపు 99 శాతం వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. అయితే ఇప్పటికీ కొన్ని ఈ-కామర్స్ సంస్థలు జీఎస్టీ 2.0కు అనుగుణంగా ధరలు తగ్గించలేదని ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై స్పందించిన కేంద్రం, ప్రస్తుతం యాంటీ-ప్రాఫెటీరింగ్ మెకానిజంను ప్రారంభించలేదని స్పష్టం చేసింది. కానీ మార్కెట్ ధోరణులను చాలా నిశితంగా తాము పరిశీలిస్తున్నామని స్పష్టం చేసింది. మరోవైపు జీఎస్టీ 2.0 అమలులోకి వచ్చాక, చాలా సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తున్నట్లు స్వచ్ఛందంగా ప్రకటించాయి. దీని వల్ల వినియోగదారులకు ఆర్థికంగా మేలు చేకూరనుందని తెలిపాయి.

# హైదరాబాద్‌లో సోనోకో ఆఫీస్




అమెరికాకు చెందిన మరో టెక్నాలజీ దిగ్గజం తెలంగాణలో అడుగపెట్టింది. తాజాగా సోనోకో ప్రొడక్ట్స్ కంపెనీ నూతన కార్యాలయాన్ని తెరిచింది. అమెరికాకు చెందిన మరో టెక్నాలజీ దిగ్గజం తెలంగాణలో అడుగపెట్టింది. తాజాగా సోనోకో ప్రొడక్ట్స్ కంపెనీ నూతన కార్యాలయాన్ని తెరిచింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రెసిడెంట్, సీఈవో హొవార్డ్ కూకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పెట్టుబడులు నిరంతరంగా కొనసాగించనున్నట్టు, ఇక్కడ ప్రతిభ కలిగిన ఐటీ ఉద్యోగులు అత్యధికంగా లభించడంతోపాటు ఇన్నోవేషన్ కేంద్రంగా ఈ కార్యాలయాన్ని తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు.ప్రస్తుతం ఈ సెంటర్ 145 మంది ప్రొఫెషనల్స్ విధులు నిర్వహిస్తుండగా, భవిష్యత్తులో ఈ సంఖ్యను భారీగా పెంచుకునే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ టెక్నాలజీ కార్యకలాపాల్లో హైదరాబాద్ సెంటర్ కీలక పాత్ర పోషించనున్నదన్నారు.

# హొండా ఎలివేట్ ఎడిషన్




ప్రీమియం కార్ల తయారీ సంస్థ హొండా కార్స్..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్, నవంబర్ 20: ప్రీమియం కార్ల తయారీ సంస్థ హొండాకార్స్..దేశీయ మార్కెట్లోకిమరోమాడల్‌ను అందుబాటులోకితీసుకొచ్చింది. ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా ఎలివేట్ ఏడీవీ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.రెండు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.15.29 లక్షలుగాను, గరిష్ఠంగా రూ.16.66 లక్షలుగా నిర్ణయించింది.

# ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్.. సరికొత్త ఫీచర్‌ను తీసుకువస్తున్న వాట్సాప్..!




దాంతో అకౌంట్స్‌ను వాడుకునే సౌకర్యం అందుబాటులోకి తేబోతున్నది. ఈ అప్‌డేట్ ఐఓఎస్

బీటావెర్షన్‌లో అందుబాటులో ఉందిప్రముఖ ఇన్‌స్టం ట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిం ది. ఐఓఎస్ యూజర్ల కోసం సరికొత్త ఫీచర్‌ను తీసుకు వస్తున్నది. దాంతో ఒకేడివైజ్‌లో రెండు వాట్సాప్ అకౌంట్స్‌ను వాడుకు నేసౌకర్యం అందుబా టులోకి తేబోతున్నది. ఈ అప్‌డేట్ ఐఓఎస్ బీటావెర్షన్‌లో అందుబాటులో ఉంది. త్వరలోనే అందరికీ అందుబా టులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తే వేర్వేరు వ్యక్తిగత, ప్రొఫెషనల్ నంబర్లు ఉన్న వారికి మంచి ఆప్షన్‌గా మారనున్నది. ప్రతి అకౌంట్ చాట్ హిస్టరీ, బ్యాకప్స్, ప్రైవసీ సెట్టింగ్స్ భిన్నంగా ఉంటాయి. ముఖ్యంగా ఒక వాట్సాప్ అకౌంట్‌లో ఏదైనా మెసేజ్ వచ్చిన సమయంలో.. నోటిఫికేషన్ ఏ అకౌంట్ నుంచి వచ్చిందో సైతం స్పష్టంగా చూపిస్తుంది.సెక్యూరిటీ ఫీచర్స్‌ను మార్చే సమయంలో యాప్ లాక్ (ఫేస్ ఐడీ, పాస్‌కోడ్) సపోర్ట్ సైతం ఉంటుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ పరిమిత సంఖ్యలో యూజర్లకు టెస్టింగ్ దశలో అందుబాటులో ఉంది. విజయవంతమైతో త్వరలోనే రోలవుట్ చేసే ఛాన్స్ ఉంది. చాలా మంది ఐఫోన్స్ యూజర్స్ రెండు నంబర్లు వ్యక్తిగత, ప్రొఫెషనల్ నంబర్స్‌ను వినియోగిస్తున్నారు. కొత్త ఫీచర్‌తో వాట్సాప్ బిజినెస్ వంటి యాప్‌ల అవసరం తక్కువగా ఉంటుంది. సజావు ఒక అకౌంట్ నుంచి మరో అకౌంట్‌కి మారడం, ప్రతి అకౌంట్‌కు సొంతంగా ఐడెంటిటీ ఉంటుంది. వాస్తవానికి చాలాకాలంగా ఐఓఎస్‌లో ఇలాంటి ఫీచర్ కోసం డిమాండ్ ఉన్నది. కొత్త ఫీచర్ కారణంగా వాట్సాప్ యూజర్లు మరింత నియంత్రణ, ఫ్లెక్సిబులిటి ఇస్తుంది. ప్రస్తుతం బీటా వెర్షన్‌లో ఈ ఫీచర్ టెస్టింగ్ దశలో ఉంది. అకౌంట్‌ను జోడించేందుకు రెండో నంబర్ అవసరమవుతుంది. అప్‌డేట్, టెస్ట్ ఫ్లైట్ ఇన్‌స్టాలేషన్ అవసరం అయ్యే అవకాశం ఉంది.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్ ఇకపై 100% విత్‌డ్రా చేసుకునే ఛాన్స్!




ఈపీఎఫ్ విత్‌డ్రా నిబంధనలు సరళీకరించిన ఇకపై ఎలాంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా- అనారోగ్యం, విద్య, వివాహం కోసం 100 శాతం విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం! పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్. ఈపీఎఫ్ఓ సోమవారం ఏడు కోట్లకు పైగా ఉన్న పీఎఫ్ ఖాతాదారుల కోసం విత్‌డ్రా నిబంధనలను సరళీకరించింది. ఇకపై ప్రత్యేక సందర్భాల్లో ఖాతాదారులు తమ ఈపీఎఫ్ అకౌంట్‌లోని 100 శాతం నిధులను ఉపసంహరించుకునేందుకు వీలు కల్పించింది.కేంద్ర కార్మిక శాఖామంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలోని ఈపీఎఫ్ఓ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సోమవారం సమావేశమైంది. ఇందులో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు కార్మిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈపీఎఫ్ ఖాతాదారులకు మరింత సౌలభ్యం కలిగించేందుకు, సీబీటీ 13 సంక్లిష్టమైన నిబంధనలను కలిపి, ఒక నిబంధనలోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం, అనారోగ్యం, విద్య, వివాహం, గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు లాంటి అత్యవసర సమయాల్లో 100 శాతం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. ఇంకా క్లియర్?గా చెప్పాలంటే, ఇప్పుడు ఉద్యోగులు తమ వాటాతో సహా యజమాని జమ జమ చేసిన పీఎఫ్ డబ్బులు కూడా పూర్తిగా విత్‌డ్రా చేసుకోవచ్చు.ఇంతకు ముందు వివాహం, విద్య రెండింటికీ కలిపి కేవలం 3 సార్లు మాత్రమే పీఎఫ్ అకౌంట్ నుంచి పాక్షిక ఉపసంహరణలు చేసుకోవడానికి వీలుండేది. కానీ దానిని ఇప్పుడు మరింత సరళీకరించారు. ఇకపై విద్య కోసం 10 సార్లు, వివాహం కోసం 5సార్లు ప్రావిడెంట్ ఫండ్ ఉపసంహరించుకునే వీలు కల్పించారు. అలాగే ఉద్యోగులు ఎవరైనా పీఎఫ్ విత్‌డ్రా చేయాలంటే, కనీసం 12 నెలల సర్వీస్ ఉండాలని నిర్దేశించారు.కారణాలు చెప్పాల్సిన పనిలేదు!గతంలో ఉపసంహరించాలంటే, కచ్చితంగా ఉండేది. అంటే ప్రకృతి వైపరీత్యాలు, నిరంతర నిరుద్యోగం, అంటు వ్యాధులు మొదలైన అత్యవసర పరిస్థితులు ఎదు ర్కొంటున్నట్లు ఈపీఎఫ్ఓకు చెప్పాల్సి ఉండేది.దీని వల్ల తరచుగా క్లెయిమ్?లు రిజెక్ట్ కావడం, దీనితో ఖాతాదారుల నుంచి ఫిర్యాదులు రావడం పరిపాటిగా ఉండేది. ఇప్పుడు ఆ సమస్యను కూడా క్లియర్ చేసే ప్రయత్నం చేశారు. ఇకపై ఈపీఎఫ్ ఖాతాదారులు తమ డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి ఎలాంటి కారణాలు చెప్పాల్సిన పనిలేదు.కానీ- కనీస బ్యాలెన్స్ ఉంటే మంచిది!పీఎఫ్ ఖాతాదారులు తమ కంట్రిబ్యూషన్‌లో కనీసం 25 శాతాన్ని ఎల్లప్పుడూ నిర్వహించాలని ఒక నిబంధన తీసుకువచ్చారు. దీని వల్ల ఈపీఎఫ్ఓ ఇచ్చే అధిక వడ్డీ రేటు (ప్రస్తుతం సంవత్సరానికి 8.25 శాతం) లభిస్తుంది. దీని వల్ల పెద్ద మొత్తంలో పదవీ విరమణ నిధి సమకూరే అవకాశం ఉంటుంది. ఈ హేతుబద్ధీకరణ వల్ల ఖాతాదారులకు అవసర సమయాల్లో నిధులు అందుతాయి. చివరకి పదవీ విరమణ సమయంలో కూడా పెద్ద మొత్తంలో డబ్బులు చేతికి వస్తాయి.ఈ తాజా నిబంధనల వల్ల ఖాతాదారులు ఎలాంటి పత్రాలు సమర్పించకుండానే తమ పీఎఫ్ డబ్బులను 100 శాతం క్లెయిమ్ చేసుకునే వీలు కలుగుతుంది.'విశ్వాస్ పథకం' ప్రారంభంపీఎఫ్ వ్యాజాల పరిష్కారం కోసం ఈపీఎఫ్ఓ ఇప్పుడు 'విశ్వాస్ పథకం'ను ప్రారంభించింది. పీఎఫ్ బకాయిల చెల్లింపులు ఆలస్యం కావడం లాంటి సమస్యలకు దీని ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపింది. ఈ పథకం 6 నెలలపాటు అమలులో ఉంటుంది. తరువాత మరో 6నెలలు దానిని పొడిగిస్తారు. ఇది పీఎఫ్ ఖాతాదారులకు, పెన్షనర్లకు ఉపయుక్తంగా ఉంటుందని ఈపీఎఫ్ఓ తెలిపింది.అంతేకాదు ఈపీఎఫ్ఓ 3.0లో భాగంగా పీఎఫ్ సేవలను ఆధునికీకరించడానికి సీబీటీ - "కాంప్రిహెన్సివ్ మెంబర్?-సెంట్రిక్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫ్రేమ్‌వర్క్"ను ఆమోదించింది. దీని ద్వారా వేగంగా, ఆటోమేటిక్?గా క్లెయిమ్ సెటిల్మెంట్ జరిగిపోతుంది. అంతేకాదు వివిధ భాషల్లో సెల్ఫ్-సర్వీస్ అందుబాటులోకి వస్తుంది.

# త్వరలో 'ఆధార్'లో భారీ మార్పులు! కొత్తగా యాప్, ఫేసియల్ అథెంటికేషన్!




మన దేశంలో ఆధార్ కార్డు ప్రాముఖ్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పొందాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు ఇలా ఎక్కడ ఏ పని జరగాలన్నా ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా మారిపోయింది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరికి ఆధార్ ముఖ్యమైన గుర్తింపు కార్డుగా మారింది. అంతటి ప్రాధాన్యమున్న ఆధార్‌లో ఇప్పటికే అనేక మార్పులు చేయగా, ప్రజలు సులభంగా వినియోగించేలా మరికొన్ని మార్పులను ప్రవేశపెట్టనుంది భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ). ఈ నేపథ్యంలోనే తెలుసుకుందాం.కాగా, ఆన్‌లైన్‌లో ఆధార్ వివరాలు మార్చుకునేలా ఇటీవలెకొత్తఅప్‌డేట్‌ను తీసుకు వచ్చారు. ఫలితంగా ఆధార్‌కు సంబంధించిన మొబైల్ నంబర్, ఈ మెయిల్ అడ్రస్, చిరునామాను సులభంగా ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. దీంతో ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సిన అవసరంఉండదు.తర్వాత బయోమెట్రిక్ అథెంటికేషన్‌లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చింది ఆధార్ సంస్థ. ఇప్పటి వరకు ఉన్న ఫింగర్ ప్రింట్, కంటి ఐరిస్ స్కాన్‌ను ఇప్పుడు మరింత ప్రతిభావంతంగా పనిచేసేలా వర్పులు చేశారు. ఫలితంగా బ్యాకింగ్, ఇన్సూరెన్స్‌తో పాటు ఇతర సేవలు ఉపయోగించే సమయంలో సులభంగా, వేగంగా పనులు పూర్తిచేసుకోవచ్చు. ముఖ్యంగా ప్రజల గోప్యతను దృష్టిలో పెట్టుకుని మాస్క్‌డ్ ఆధార్‌ను వినియోగించేలా ప్రచారం చేస్తుంది. ఇందులో 12 అంకెల పూర్తి ఆధార్ నంబర్ కాకుండా చివరి నాలుగు నంబర్?లు మాత్రమే కనిపిస్తాయి. దీని వల్ల యూజర్ల ప్రైవసీ భద్రంగా ఉంటుందని అంటున్నారు.బ్యాకింగ్? రంగంలో ముఖ్యమైన ఈ కేవైసీ ప్రక్రియను మరింత సులభంగా మార్చారు. ఫలితంగా కొత్త బ్యాంక్ ఖాతా, మొబైల్ కనెక్షన్?, లేదా ఏదైనా ఆన్‌లైన్ సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుంది.పాన్, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డును లింక్ చేసినప్పటి నుంచి ట్యాక్స్, ఆర్థిక సేవలకు సంబంధించిన మోసాలు తక్కువవయ్యాయి.త్వరలో తీసుకువచ్చే మార్పులుఆధార్‌ను మరింత సురక్షితంగా, ఆధునికంగా మార్చేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) అనేక మార్పులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే త్వరలోనే కొత్త మార్పులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. ఇందులో ముందుగా బయోమెట్రిక్ వెరిఫికేషన్‌లో భాగంగా ఫేస్ అథెంటికేషన్ ఫీచర్‌ను తీసుకురానుంది. ఫలితంగా ఇప్పుడు వాడుతున్న ఫింగర్ ప్రింట్?, ఐరిస్ స్కాన్‌కు అదనంగా ఫేసియల్ అథెంటికేషన్‌ను యూజర్లు వినియోగించుకోవచ్చు.ఇకపై ఆధార్ వెరిఫికేషన్‌ను ఆఫ్‌లైన్‌లోనూ చేసుకునేలా యూఐడీఏఐ కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. దీని వల్ల ఇంటర్‌నెట్ సదుపాయం లేకుండానే ఆధార్ వెరిఫికేషన్ సులభంగా చేసుకోవచ్చు.ముఖ్యంగా డిజిటల్ ఆధార్ వాలెట్‌లా ఉపయోగపడేలా కొత్తగా ఒక యాప్‌ను తీసుకురానుంది యూఐడీఏఐ. ఫలితంగా ఆన్‌లైన్?, ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సులభంగా కావడంతో పాటు యూజర్ వివరాలు భద్రంగా ఉంటాయి.ఇంకా ప్రజల వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచేలా కొత్త ఎన్‌క్రిప్షన్?, మల్టీ ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను యూఐడీఏఐ ప్రవేశపెట్టనుంది. ఇది ప్రజల వివరాలను చోరీ కాకుండా చేసి మోసాలను అరికడుతుంది.

# బ్యాంక్ కస్టమర్లకు గుడ్ న్యూస్- ఇకపై గంటల వ్యవధిలోనే చెక్ క్లియరెన్స్!

బ్యాంక్ కస్టమర్లకు గుడ్ న్యూస్. ఇకపై చెక్కు క్లియరన్స్ ఒక్కరోజులోనే (సేమ్ డే) పూర్తి కానుంది. అది కూడా కొన్ని గంటల్లోపే. ఆర్?బీఐ సూచించిన ఈ సెటిల్మెంట్ ఫ్రేమ్‌వర్క్ అక్టోబర్ 4 నుంచే అమల్లోకి రానుంది.టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక చాలా వరకు బ్యాంకింగ్ కార్యకలాపాలు వేగవంతం అయ్యాయి. మొబైల్‌లోనే వేగంగా నగదు చెల్లింపు, స్వీకరణ చేసుకునే వెసులుబాటు కలిగింది. ముఖ్యంగా మొబైల్ అప్లికేషన్ (బ్యాంకింగ్ యాప్స్) అందుబాటులోకి వచ్చాక బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం చాలా వరకు తగ్గింది. కానీ ఇప్పటికీ చెక్కుల విషయంలో మాత్రం చాలా ఆలస్యం అవుతోంది. ప్రస్తుతం ఏదైనా ప్రైవేటు బ్యాంకులైన హెచ్?డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా ప్రైవేటు బ్యాంకులు అన్నీ అక్టోబర్ 4 నుంచి ఒకే రోజు చెక్ క్లియరెన్స్ చెక్కు క్లియర్ కావాలంటే కనీసం 2 రోజుల సమయం పడుతోంది. దీని వల్ల కస్టమర్లకు ఎంతో ఇబ్బంది ఏర్పడుతోంది. అందుకే ఆర్?బీఐ నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం, ఇకపై చెక్ క్లియరెన్స్ ఒక్కరోజులోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనికి ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు అంగీకరించడంతో నుంచి చెక్ క్లియర్స్ అదే రోజు కొన్ని గంటల్లోనే పూర్తి కానుంది.ఇది ఎలా పనిచేస్తుందిచీ దానిని క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో ఫేజ్ ప్రారంభం కానుంది. ఇదే జరిగితే మునుపటిలా రోజుల తరబడి చెక్ క్లియరెన్స్ కోసం వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.దేశంలోని అతిపెద్ద ప్రైవేటు బ్యాంకులైన హెచ్?డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా ప్రైవేటు బ్యాంకులు అన్నీ ఒకే రోజు చెక్ క్లియరెన్స్ చేస్తామని తెలియజేశాయి. అయితే చెక్ బౌన్స్ కాకుండా, ఆలస్యం లేదా తిరస్కరణకు గురికాకుండా ఉండడానికి కస్టమర్లు అన్ని వివరాలు కచ్చితంగా నింపాల్సి ఉంటుందని అవి స్పష్టం చేశాయి. అంతేకాదు భద్రత కోసం పాజిటివ్ పే సిస్టమ్‌ను ఉపయోగించాలని బ్యాంకులు తమ కస్టమర్లను కోరుతున్నాయి. రూ.50వేల కంటే ఎక్కువ విలువైన చెక్కులను డిపాజిట్ చేయాలంటే, కనీసం 24 పనిగంటలకు ముందు కస్టమర్ల తమ ఖాతా నంబర్, చెక్ నంబర్, తేదీ, డబ్బు మొత్తం, లబ్ధిదారుడి పేరును బ్యాంకుకు తెలియ జేయాలని సూచిస్తున్నాయి. అన్ని వివరాలు సరిపోతేనే, బ్యాంకులు ఆ చెక్‌లను ధ్రువీకరిస్తాయి.




ఆ తరువాత అన్ని వివరాలు సరిపోతేనే చెక్‌లను క్లియర్ చేస్తాయి. లేకుంటే చెక్ క్లియరెన్స్ అభ్యర్థనను తిరస్కరించే అవకాశం ఉంటుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 22 - 11 - 2025

## యాక్షన్ అవతార్‌లో నాగచైతన్య.. ఎన్‌సీ 24 బీటీఎస్ వీడియో చూస్తే గూస్‌బంప్స్ అంతే..!



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ వర్మ దండుతో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎన్‌సీ 24 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఎన్‌సీ 24 బీటీఎస్ మేకింగ్ వీడియోను విడుదల చేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నవంబర్ 23న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. నాగచైనత్య కెరీర్‌లో ఇదివరకెన్నడూ చేయని స్టంట్స్ చేయబోతున్నాడని బీటీఎస్ వీడియో చెప్పేస్తుంది. ఈ సినిమా కోసం కథలో చాలా కీలకమైన రంగురంగుల కోటను భారీ బడ్జెట్‌తో ప్రత్యేకంగా నిర్మించినట్టు అర్థమవుతోంది. ఈ కోట సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెబుతున్నాయి.

## గ్లామర్ క్వీన్ ట్రెడిషనల్ లుక్



ప్రస్తుతం సోషల్ మీడియాలో హీరోయిన్స్ ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్నారు. సినిమా అప్డేట్స్ షేర్ చేస్తుంటారు. అలాగే రోజూ క్రేజీ క్రేజీ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంటారు. గ్లామర్ మోడ్రన్ లుక్ లో అరాచకం సృష్టించడమే కాదు.. అప్పుడప్పుడు ట్రెడిషనల్ లుక్ లోనూ కట్టిపడేస్తుంటారు. తాజాగా ఓ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతోమంది హీరోయిన్స్ వస్తుంటారు. ఒకటి రెండు చిత్రాలతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న తారలు ఉన్నారు. మరికొందరు తొలి సినిమాతోనే భారీ డిజాస్టర్ ఖాతాలో వేసుకుంటారు. దీంతో ఆ తర్వాత ఊహించని విధంగా తెలుగు చిత్రాలకు దూరమవుతుంటారు. హిందీ, కన్నడ, మలయాళీ భాషలకు చెందిన అమ్మాయిలు తెలుగులో కథానాయికలుగా దూసుకుపోతుంటారు. పైన ఫోటోలో రాజకుమారిలా ముస్తాబైన ఈ హీరోయిన్ తెలుగు సినిమాతోనే నటిగా తెరంగేట్రం చేసింది. కానీ అందం, అభినయంతో మెప్పించినప్పటికీ అదృష్టం మాత్రం కలిసిరాలేదు. ఆమె నటించిన తొలి చిత్రం అట్టర్ ప్లాప్ అయ్యింది. దీంతో బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు .. అక్కడే బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తూ స్టార్ డమ్ సంపాదించుకుంది. ఈ అమ్మడు కుర్రవాళ్ల హాట్ ఫేవరేట్. తెలుగులో కేవలం రెండు సినిమాల్లో నటించింది. ఫస్ట్ మూవీ అట్టర్ ప్లాప్ కాగా.. సెకండ్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. అయినప్పటికీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.3 కోట్ల వరకు వసూలు చేస్తుంది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ దిశా పటానీ. తెలుగులో లోఫర్ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. వరుణ్ తేజ్ నటించిన ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. దీంతో హిందీలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే బిజీ అయ్యింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ జోడిగా కల్కి చిత్రంలో నటించింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. కల్కి సినిమా దాదాపు 1000 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇటీవల సూర్య జోడిగా కంగువ చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడు చీరకట్టులో మరింత అందంగా మెరిచింది.

## రచయిత హత్య నేపథ్యంలో అర్జున్ సర్జా 'మఫ్టీ పోలీస్'

ఐశ్వర్యా రాజేశ్ లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. ఈ పోలీస్ ఇన్వెస్టిగేషన్ మూవీ తెలుగులో 'మఫ్టీ ?ోలీస్' టైటిల్‌తో రేపు రిలీజ్ కానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో రూ?ందిన ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీలక్ష్మిజ్యోతి క్రియేషన్స్ ద్వారా ఏఎన్ బాలాజీ విడుదల చేస్తున్నారు. "ఒక రచయిత హత్య నేపథ్యంలో పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందింది. ఇటీవలి కాలంలో కొందరు పిల్లలకు ఇబ్బందిగా మారిన ఆటిజం వ్యాధి గురించి కూడా ఈ సినిమాలో చర్చించడం జరిగింది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది" అని చెప్పారు ఏఎన్ బాలాజీ.





## ఆ విమర్శలు చాలా వేదనకు గురిచేస్తున్నాయి: కయాదు లోహర్



నటీనటులు ప్రశంసలనే కాదు విమర్శలను ఎదుర్కోక తప్పదు. అలా అభినందనలకు ఉప్పొంగేవారు, విమర్శలను మాత్రం తట్టుకోలేరు. ఇది వాస్తవం. ఇప్పుడు నటి కయాదు లోహర్ పరిస్థితి కూడా ఇలాంటిదే. 2021లో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు కన్నడం, మలయాళం, తెలుగు, మరాఠీ, బెంగాళీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా నాయకిగా పేరు తెచ్చుకుంటున్నారు. అయితే తమిళంలో నటించిన డ్రాగన్ చిత్రానికి ముందు ఈ భామకు అంత పేరు లేదు. ఎప్పుడైతే ప్రదీప్ రంగనాథ్‌తో డ్రాగన్ చిత్రంలో నటించారో అప్పటి నుంచి ఒక్క సారిగా స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకున్నారు. ప్రస్తుతం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. కాగా ఇటీవల ఒక నటి బరువుపై జరిగిన చర్చలో తలదూర్చిన కయా దు లోహర్‌పై కూడా విమర్శలు రావడం మొదలెట్టాయి. దీంతో తనను టార్గెట్ చేస్తున్నారని ఈ అమ్మడు వాపోతున్నారు. దీని గురించి కయాదు లోహర్ ఓ యూట్యూట్ ఛానల్‌కు ఇచ్చిన భేటీలో తన గురించి జరుగుతున్న విమర్శలు చాలా వేదనకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక సంప్రదాయబద్ధమైన కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిని తానని అన్నారు. తన గురించి వెనుక విమర్శించినా బాధపడకపోయినా అది తనను వేధిస్తూనే ఉంటుందన్నారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కాగా ప్రస్తుతం ఈ భామ తమిళంలో నటుడు అథర్వకు జంటగా నటిస్తున్న ఇదయం మురళి అనే చిత్రం త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. అదే విధంగా జీవీ ప్రకాశ్‌కు జంటగా ఆమ్మోర్టల్ అనే చిత్రం నిర్మాణ దశలో ఉంది. కాగా నటుడు శింబు సరసన ఒక చిత్రంలో నటించనున్నారు.అదే విధంగా నటుడు దనుష్‌కు జంటగా నటించనున్న చిత్రానికి లబ్బర్ బంతు చిత్రం ఫేమ్ తమిళరసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నారు. వీటితో పాటూ కన్నడం, తెలుగు, మలయాళం భాషల్లోనూ ఒక్కో చిత్రంలో నటిస్తున్నారు.

## సినిమాలో ఆంధ్ర కింగ్ నేను కాదు.. ఉపేంద్ర షాకింగ్ ట్విస్ట్



టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్న చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రామ్ టాప్ హీరో ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో రామ్ అండ్ ఉపేంద్ర టీం ప్రమోషనల్ ఇంటర్వ్యూలతో బిజీగా ఉంది.రియల్ ఆంధ్ర కింగ్ ఎవరనే దానిపై వస్తున్న పుకార్లపై ఉపేంద్ర స్పష్టత ఇచ్చాడు. 'ఆంధ్ర కింగ్ నేను కాదు. రామ్ పోతినేని కూడా కాదు. సినిమాలో మరో వ్యక్తి ఉన్నాడు అతడే నిజమైన ఆంధ్ర కింగ్..' అని చెప్పాడు ఉపేంద్ర. సినిమాలో ఆంధ్ర కింగ్ అంటే ఉపేంద్రనే అని ఇప్పటిదాకా ఫిక్సయిన వారికి.. ఈ కన్నడ స్టార్ యాక్టర్ చేసిన తాజా కామెంట్స్ క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఇంతకీ ఆ మూడో వ్యక్తి ఎవరని తెగ ఆలోచించడం మొదలుపెట్టేశారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరనేది మాత్రం సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ట్విస్ట్‌తో మేకర్స్ సినిమాపై మరింత అంచనాలు పెంచేస్తున్నారు. ఈ చిత్రంలో సూర్యకుమార్ అభిమాని పాత్రలో రామ్ నయా అవతార్‌లో కనిపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశాయి. ఈ మూవీలో రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైవత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.



## ఓటీటీకి తెలుగు ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ సిరీస్.. ఎక్కడ చూడాలంటే?

ఓటీటీ ప్రియులను అలరించేందుకు మరో సరికొత్త ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ వచ్చేస్తోంది. టాలీవుడ్‌లో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్. ఈ వెబ్ సిరీస్‌కు జస్విని దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ రివీల్ చేశారు. ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్ సిరీస్ వచ్చేనెల 5 నుంచి ప్రముఖ ఓటీటీ ఆహాలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే ప్రతి శుక్రవారం కొత్త ఎపిసోడ్ ప్రసారం కానుందని తెలిపారు. తెలుగుతో పాటు తమిళంలోనూ అందుబాటులో ఉండనుంది. కాగా.. ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లో అశ్విన్, శ్రీతు, గురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ టీజర్ చూస్తే ధూల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే హత్యల నేపథ్యంలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332